teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 108 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 13 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెట్లందరూ అత్యుత్తమ ప్రదర్శణ

### ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడు : ప్రధాని మోదీ



న్యూ ఢిల్లీ, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): అథ్లెట్లందరూ తమ అత్యుత్తమ ప్రదర్శన చేశారని, వారిని చూసి ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్ల ప్రదర్శనలను ప్రధాని సోషల్ మీడియా ద్వారా ప్రశంసించారు. ఎక్స్ లో ఒక పోస్ట్‌లో, మిస్టర్ మోడీ మాట్లాడుతూ, పారిస్ ఒలింపిక్స్ ముగిసే సమయానికి, ఆటల ద్వారా మొత్తం భారతీయ బృందం యొక్క ప్రయత్నాలను తాను అభినందిస్తున్నాను. ప్రధాన మంత్రి కూడా మన క్రీడా హీరోలకు వారి రాబోయే ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. పారిస్ క్రీడల్లో 16 క్రీడాంశాల్లో మొత్తం 117 మంది భారతీయ అథ్లెట్లు పాల్గొనడంతో భారత్ ఒక రజతం, ఐదు కాంస్య పతకాలతో 71వ స్థానంలో నిలిచింది.



## జాతీయ జెండాను చేతపట్టని వాడు భారతీయుడే కాదు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

.. వివరాలు 2లో



## రాష్ట్రంలో డెంగ్యూ విజృంభణ

### వాతావరణ మార్పులతో మొదలైన సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా ప్రభలుతున్న జ్వరాలు

రోగులతో కక్కిరిసిపోతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో భారీగా డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా తెలంగాణలో సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా జ్వరాలు ప్రభలుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ కేసులు నమోదు అవుతున్నాయి. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో కక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లో రోజు రోజుకి డెంగ్యూ కేసులు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలోనే

మిగతా 2 లో




## దివ్యాంగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై హైకోర్టులో పిల్

### స్మితా సబర్వాల్‌పై చర్యలకు యూపీఎస్సీకి ఆదేశాలు ఇవ్వాలి:పిటిషనర్

దివ్యాంగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ ఐఏఎస్ స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిల్ దాఖలైంది. సామాజికవేత్త వసుంధర పిటిషన్ దాఖలు చేశారు. స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని యూపీఎస్సీ చైర్మన్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. అయితే.. ఈ సందర్భంగా కోర్టు కొన్ని కీలక ప్రశ్నలు సంధించింది.

హైదరాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): పిటిషనర్‌కు ఉన్న అర్హతను హైకోర్టు ప్రశ్నించింది. పిటిషనర్ ఒక వికలాంగులారని అడ్వకేట్ తెలిపారు. పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. దివ్యాంగులు ఐఏఎస్‌లుగా పని చేయలేరంటూ అవమానించేలా సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సబర్వాల్ బహిరంగ క్షమాపణలు

మిగతా 2 లో

RYTHU BIMA

## నిరుపేద రైతుల అభ్యున్నతికి "సర్కార్" రైతు బీమాపై ఫోకస్

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): నిరుపేద రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ సర్కార్ రైతు బీమాపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 సంవత్సరానికి

మిగతా 2 లో



## ఏడాది కాలంలోనే పర్యాటక అభివృద్ధిని చూస్తారు

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఏడాది కాలంలోనే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిని చూస్తారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

మిగతా 2 లో

## ఇకపై గ్రేడ్లకు బదులు ఎంబీజీఏగా కాలేజీలకు గుర్తింపు

కొత్త నిబంధనలపై రాష్ట్రాల స్థాయిలో అవగాహన ఏర్పాట్లు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలుకు కసరత్తు

NATIONAL ASSESSMENT AND ACCREDITATION COUNCIL
NAAC
EXCELLENCE • CREDIBILITY • RELEVANCE

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): కాలేజీలను గుర్తించే విధానాన్ని సమూలంగా మార్చేందుకు న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్) చర్యలు చేపట్టింది. అందుకోసం కొత్త నిబంధనలను రూపొందిస్తున్నది. తదనుగుణంగా ఇకపై ఏ, బీ, సీ, డీ గ్రేడ్లకు బదులుగా 5 స్థాయిల్లో మెచ్యూరిటీ బేస్డ్ గ్రేడెడ్ అక్రెడిటేషన్లు (ఎంబీజీఏ) జారీచేయనున్నది. దీనిపై న్యాక్ ఇటీవల బెంగళూరులో విస్తృతస్థాయి సమావేశాలను నిర్వహించింది. దక్షిణాది

మిగతా 2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు

### కెసిఆర్ పాలనలో సాగు స్వర్ణయుగంలాగా ఉండేది

### కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి గడ్డుకాలం వచ్చింది

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగు విస్తీర్ణం తగ్గిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. కెసిఆర్ పాలనలో సాగు స్వర్ణయుగంలాగా ఉండేదని కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి గడ్డుకాలం వచ్చిందని మండిపడ్డారు. కెటిఆర్ తన ట్విట్టర్ లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఒక సంవత్సరంలోనే 15.30 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గడంతో తెలంగాణ రైతు బతుకుకు తొలి ప్రమాద సంకేతమని కెటిఆర్ తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో దేశానికే అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణ, ఎనిమిది నెలల్లో ఎందుకింత విధ్వంసం ఏర్పడిందని ప్రశ్నించారు. రుణమాఫీ

మిగతా 2 లో

## మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీర్ పై కేసు నమోదు

### ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ హైకోర్టులో పిటిషన్

.. వివరాలు 2లో

## రోడ్లపై వరద నీటి నిల్వకు చెక్ పెట్టనున్న బల్దియా

### లక్ష, 5 లక్షలు, 10 లక్షల లీటర్ల కెపాసిటీతో ట్యాంకుల నిర్మాణాలు

### వీటిపై ఇటీవల అసెంబ్లీలోనూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

### గ్రేటర్ సిటీలో రూ.10 కోట్లతో 50 ప్రాంతాల్లో ఏర్పాటు



హైదరాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): సిటీలో వానలు పడ్డప్పుడు రోడ్లపై వరద నీరు నిలిచి ట్రాఫిక్ జామ్‌లు అయ్యే ఏరియాల్లో నివారణకు బల్దియా చర్యలు చేపట్టింది. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద హోల్డింగ్ స్ట్రక్చర్లను నిర్మిస్తోంది. ఇందుకు లక్ష, 5 లక్షలు, 10 లక్షల లీటర్ల కెపాసిటీతో పాయింట్ల వారీగా

మిగతా 2 లో



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్

### వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు

హైదరాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం గోల్కొండ కోటను సందర్శించారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మన సాంస్కృతిక వారసత్వం

మిగతా 2 లో

## మరోసారి "కవితకు" మధ్యంతర బెయిల్‌ను తిరస్కరణ

### ఇప్పటికే చార్జిషీట్లు దాఖలు..

### కేసులో 493 మంది సాక్షులు



న్యూ ఢిల్లీ, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు సోమవారం విచారణ జరిపింది. మద్యం పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో తన బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత శుక్రవారం సుప్రీం కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ బెయిల్ పిటిషన్‌ను సోమవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు

మిగతా 2 లో

# దివ్యాంగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై హైకోర్టులో పిల్

**మొదటి పేజీ తరువాయి**

చెప్పాలని సీఎస్ బీ ఐఏఎస్ అకాడమీ చీఫ్, మాజీ ఐఏఎస్ మల్లవరపు బాలలత ఇటీవల డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఇలాంటి పోస్టు పెట్టడం దారుణమని, ఆమెపై సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమా? లేక ప్రభుత్వ అభిప్రాయాలా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు తీర్పులను కూడా ఆమె వ్యతిరేకిస్తున్నారా? అన్నది చెప్పాలన్నారు. దివ్యాంగులు ఎక్కువ సేపు పని చేయలేరంటూ వారి సామర్థ్యాన్ని నిర్ణయించడానికి స్మితకు ఏం అధికారం ఉందని ప్రశ్నించారు. ఏ అంశాల ప్రాతిపదికగా ఆమె ఈ నిర్ణయానికి వచ్చిందో చెప్పాలన్నారు. స్మితా సబర్వాల్ కు, నాకు సివిల్స్ ఎగ్జామ్ పెట్టండి. ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో చూద్దాం అని బాలలత ఓపెన్ చాలెంజ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే తొలి ఉద్యోగం ఒక దివ్యాంగురాలికి ఇచ్చారు. ఆమె సామర్థ్యాన్ని చూసి ఇచ్చారా.. లేదంటే ఊరికే ఇచ్చారా.. అన్నది సీఎం స్పందించి తెలియజేయాల్సిన అవసరం ఉన్నది అని ఆమె కోరారు.

# జాతీయ జెండాను చేతపట్టని వాడు భారతీయుడే కాదు

హైదరాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): జాతీయ జెండాను చేతపట్టని వాడు భారతీయుడే కాదని బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. జాతీయవాద భావజాలంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని సోమవారం నుండి పంద్రాగస్టుదాకా ప్రతి ఒక్కరి ఫోన్ వాట్సప్ లో మువ్వెన్నెల జెండాను డీపీలుగా పెట్టండి అంటూ పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్ద హర్ ఘర్ తిరంగా' యాత్రలో బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. నెహ్రూ అమలు చేసిన బానిసత్వ మరకలను తుడిచివేయాలి అంబేద్కర్ గొప్ప రాజ్యాంగం అందిస్తే రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ అనేక పాపాలను యాడ్ చేసిందని తెలిపారు. మైనారిటీ సంతుష్టీకరణ విధానాలే దేశ అనిశ్చితికి కారణమని అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందిస్తే అందులో కాంగ్రెస్ అనేక పాపాలను జత చేసిందని తెలిపారు. కాంగ్రెస్ చేసిన పాపాలను బీజేపీ కడిగే పని చేస్తే తప్పుపడతారా? వక్ఫ్ బోర్డు బిల్లుకు నెహ్రూ, పీవీ, మన్మోహన్ హయాంలో సవరిస్తే తప్పులేదటఅన్నారు. ఆ తప్పులను సరిదిద్దేందుకు మోదీ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెస్తే తప్పుపడతారా? అని ప్రశ్నించారు. మతం పేరుతో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర అన్నారు. పంద్రాగస్టున జెండా, ఎజెండాను పక్కనపెట్టి మువ్వెన్నెల జెండాను ప్రతి ఇంటిపై ఎగరేయండని కోరారు.

# నిరుపేద రైతుల అభ్యున్నతికి "సర్కార్" రైతు బీమాపై ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

గాను ఆగస్టు 15 నుంచి రైతు బీమా పథకాన్ని పునరుద్ధరించనుంది. 18 నుంచి 59 ఏళ్ల వయసు గల వారు ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో మొత్తం 75.86 లక్షల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండగా గతేడాది జూన్ వరకు మరో 3.22 లక్షల మందికి కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చినట్లుగా వ్యవసాయ శాఖ గుర్తించింది. అందులో 2.32 లక్షల మంది మాత్రమే రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో అన్ని అర్హతలు ఉండి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారితో కలిపి 2.71 లక్షల మంది అర్హులని తేల్చారు. అదేవిధంగా జూలై 30 నాటికి 60 ఏళ్లు దాటిని వారిని పథకం నుంచి తొలగించి మిగతా అర్హులైన 45.13 లక్షల మంది ఇన్సూరెన్స్‌లను రెన్యూవల్ చేయాలని అధికారులు నిర్ణయించారు. వాటికి తోడు కొత్తగా అర్హులైన 2.74 లక్షల మందికి కలిపి మొత్తం 47.87 లక్షల మంది రైతులను ప్రభుత్వం రైతు బీమాలో భాగస్వాములను చేయనుంది. ఏడాదికి ఒక్కో రైతుకు రూ.3,600 చొప్పున సర్కారే ప్రీమియం చెల్లిస్తుంది. రైతు సహజంగా లేదా ప్రమాదవశాత్తు మరణించినా ఆ కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందనుంది.

# ఏడాది కాలంలోనే పర్యాటక అభివృద్ధిని చూస్తారు

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి, ఖమ్మం నగరంలోని ఖిల్లాని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తామన్నారు. తెలంగాణ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించి ప్రపంచ పటంలో స్థానం కల్పిస్తామన్నారు. ఏ జిల్లాకు వెళితే ఆ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యే లను తీసుకొని పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం కల్పించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి నిర్ణయించడం అభినందనీయమని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటికే వారు మహబూబ్ నగర్ జిల్లాలో కార్యక్రమం పూర్తిచేసుకుని ఖమ్మం జిల్లాలో ప్రారంభించారని వివరించారు. నెలకు ఒకసారి మంత్రులు ఎమ్మెల్యేలు ఆయా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కుటుంబాలతో సహా బస చేయాలని మంత్రి నిర్ణయించడం మంచి విషయమని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కిన్నెరసాని నుంచి భద్రాచలం వరకు అడవులు ఎకో టూరిజానికి అనువుగా ఉన్నాయని తెలిపారు. నేలకొండపల్లి లోని బౌద్ధ స్తూపం మొదలు జమలాపురం మీదుగా భద్రాచలంలోని సీతారాముల ఆలయం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఖిల్లాకు రోప్ వే కావాలన్న డిమాండ్ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉందని తెలిపారు. రోప్ వే నిర్మాణానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుమతులు ఇస్తూ వెంటనే సంతకాలు చేశారని, త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి, కొద్ది నెలల్లోనే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు నేలకొండపల్లి బౌద్ధ ఆరామాల వద్దకు జపాన్ లాంటి దేశాల నుంచి బుద్ధిష్టులను ఆహ్వానించాలన్నారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వచ్చి స్థానికంగా ఆదాయం పెరిగి యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ కు కేంద్రమని, ఆ ఉద్యోగులు నెలకు ఒకసారి సెలవు దొరికితే ప్రశాంతంగా గడిపేందుకు అడవుల్లో ట్రెక్కింగ్, వాకింగ్ ట్రాక్, రిసార్ట్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. వారానికి లేదా నెలకు ఒకసారి ఆటవిడుపు కోసం ఈ పర్యాటక ప్రాంతాలు ఉపయోగపడతాయన్నారు. ఆటవిడుపు తో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తే పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు

**మొదటి పేజీ తరువాయి**

పేరుతో పెట్టుబడి సాయం ఇవ్వకపోవడంతో రైతులు అవస్థలుపడుతున్నారని, మొన్న వ్యవసాయానికి కరెంట్ కట్, నిన్న రుణమాఫీలో రైతుల సంఖ్య కట్, నేడు సాగయ్యే భూవిస్తీర్ణం కట్ అని రేవంత్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేటిఆర్ చురకలంటించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నయ్ కానీ చేతలు సచివాలయం గేటు దాటడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం వాడుకునే విజన్ లేదని, ఆ ప్రాజెక్టుపై బురద రాజకీయం చేయడం తప్ప ఏమీ లేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతు సాగుకు పెట్టుబడి ఇవ్వకపోవడంతో అన్నదాతలు, కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని కెటిఆర్ దుయ్యబట్టారు.

# మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీర్ పై కేసు నమోదు



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇటీవల మేడిగడ్డ సందర్శన సందర్భంగా డ్రోన్లు ఉపయోగించినందుకు ఆయనపై స్థానిక పీఎస్‌లో కేసు నమోదైంది. ఆ కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మేడిగడ్డ సందర్శనలో భాగంగా బీఆర్ఎస్ నేతలు డ్రోన్ కెమెరాలు ఉపయోగించారు. అనుమతి లేకుండా సందర్శించడంతోపాటు డ్రోన్ కెమెరాలు ఉపయోగించారంటూ ఇంజినీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంజినీర్ ఫిర్యాదుతో మహదేవపూర్ పోలీసులు కేటీఆర్‌తో పాటు, గండ్ర వెంకటరామిరెడ్డి, బాల్కా సుమన్‌పై కేసు నమోదు చేశారు.

# రాష్ట్రంలో డెంగ్యూ విజృంభణ

**మొదటి పేజీ తరువాయి**

ఉస్మానియా, గాంధీ, ఫీవర్, నిలోఫర్ ఆసుపత్రులలో ఓపీల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది.

ఇందులో కొందరు రోగులు జ్వరం భారిన పడి మరణిస్తున్నారు. నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో వెయ్యికి పైగా ఓపీలు రిజిస్టర్ అయ్యాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఓపీలు పెరగడంతో ఆసుపత్రులలో వైద్యులు, బెడ్ల కొరత ఉందని రోగులు వాపోతున్నారు. సీజనల్ వ్యాధుల భారిన పడిన రోగులు ఆసుపత్రలకు క్యూ కడుతున్నారని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోందని ఓ వైద్యాధికారి తెలిపారు. ఇక తెలంగాణలో ఈ ఏడాది జనవరి నుంచి ఈ నెల 4 వరకు 2,847 డెంగ్యూల కేసులు నమోదు అయ్యాయని, అందులో హైదరాబాద్‌లో 1101, ఖమ్మం 287, మేడ్చల్ 268, సూర్యాపేటలో 217 డెంగ్యూ కేసులు నమోదు కాగా.. జులై 14 నాటికి తెలంగాణలో 6,500 టైఫాయిడ్, 140 మలేరియా కేసులు నమోదు అయ్యాయని వైద్యశాఖ నివేదిక వెల్లడించింది.






# ఇకపై గ్రేడ్లకు బదులు ఎంబీజీపీగా కాలేజీలకు గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రాల ఉన్నత విద్యా మండళ్ల చైర్మన్లతోపాటు పలువురు విద్యారంగ నిపుణులను ఈ సమావేశాలకు ఆహ్వానించి, న్యాక్ నిబంధనలను మరింత సరళతరం చేసేందుకు చేపడుతున్న చర్యలను వివరించింది. కొత్త నిబంధనలపై రాష్ట్రాల స్థాయిలో అవగాహన కల్పించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని అమలు చేసేందుకు సిద్ధమవ్వాలని సూచించింది. ఇప్పటివరకూ న్యాక్ గుర్తింపు కోసం కొన్ని కాలేజీలు మాత్రమే పోటీపడేవి. కానీ, ఇకపై అన్ని కాలేజీలు న్యాక్ గుర్తింపు పొందేలా ప్రోత్సహించేందుకు మార్గదర్శకాలను సవరించారు. న్యాక్ గుర్తింపును ఇచ్చేందుకు అనుసరిస్తున్న ప్రామాణికాలను 7 నుంచి 10కి పెంచారు. దీంతో ఇకపై కాలేజీలకు సంబంధించిన ఐదేండ్ల డాటాను న్యాక్ బృందం పరిశీలిస్తుంది. మౌలిక సదుపాయల పెంపు, ఫ్యాకల్టీ, ఫలితాలు, ఉపాధి అవకాశాలు, సొంత బిల్డింగ్ ఉన్నదా? లేదా? అనే అంశాలను పరిశీలించి కాలజీలకు మారులు ఇస్తుంది. గతంలో ఉన్న నిబంధనలతో కొన్ని కాలేజీలు మాత్రమే న్యాక్ గుర్తింపును పొందగలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిబంధనలను సరళీకరించాలని న్యాక్ నిర్ణయించింది. కొన్ని మార్పులు

- కాలేజీలను న్యాక్ గుర్తింపు ఉన్నవి (న్యాక్ కాలేజీలు), న్యాక్ గుర్తింపు లేనివి (నాన్-న్యాక్ కాలేజీలు)గా విభజిస్తారు. న్యాక్ గుర్తింపు పొందిన కాలేజీలకు 5 అంచెల్లో గ్రేడ్స్‌ను జారీచేస్తారు.
- 1 నుంచి 4 గ్రేడ్లు పొందిన విద్యాసంస్థలను జాతీయ విశిష్ట విద్యాకేంద్రాలుగా, ఐదో గ్రేడ్ పొందిన కాలేజీలను గ్లోబల్ ఎక్సలెన్స్ కాలేజీలుగా పరిగణిస్తారు.
- కాలేజీల్లో ఉన్న ప్రమాణాల ఆధారంగా న్యాక్ గుర్తింపు ఇచ్చేవారు. ఇకపై విద్యా సంస్థలను 3 క్యాటగిరీలుగా విభజించి, విశ్వవిద్యాలయాలు, అటానమస్ కాలేజీలు, అనుబంధ కాలేజీలుగా గుర్తిస్తారు.
- న్యాక్ అంటేనే కొన్ని కాలేజీలు భయపడుతున్నాయి. ముఖ్యంగా వసతులు అంతగా లేని కాలేజీలు న్యాక్ గుర్తింపు కోసం ప్రయత్నించడం లేదు. ఇకపై ఈ కాలేజీలను పట్టణ, గ్రామీణ ప్రాంత కాలేజీలుగా విభజించి, నిబంధనలకు అనుగుణంగా సడలింపు ఇస్తారు.
- ఇప్పటి వరకూ న్యాక్ బృందాలు కాలేజీలను స్వయంగా పరిశీలించిన తర్వాతే గుర్తింపు ఇచ్చేవి. అలా కాకుండా ఇకపై ఆన్‌లైన్‌లోనూ పరిశీలించి అనుమతులు ఇవ్వాలని న్యాక్ భావిస్తున్నది.

# మరోసారి "కవితకు" మధ్యంతర బెయిల్‌ను తిరస్కరణ

**మొదటి పేజీ తరువాయి**

జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా కవిత తరుపు న్యాయవాది ముకుల్ రోహత్గి మధ్యంతర బెయిల్ కోరారు. అయిదు నెలల నుంచి కవిత జైల్లో ఉన్నారు. ఇప్పటికే చార్జిషీట్లు దాఖలు చేశారు. ఈ కేసులో 493 మంది సాక్షులు ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే మనీశ్ సిసోడియా, కేజ్రీవాల్‌కు బెయిల్ ఇచ్చారు. కవిత ఒక మహిళ మధ్యంతర బెయిల్ ఇవ్వండి అని కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కవితకు మధ్యంతర బెయిల్‌ను తిరస్కరించింది. కవిత బెయిల్ పిటిషన్‌పై ఈడీ, సీబీఐకి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. కవిత బెయిల్ దర్యాప్తు సంస్థలు సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది. ఈడీ, సీబీఐలకు స్వయంగా నోటీసులు అందించేందుకు అనుమతి ఇచ్చింది. సుప్రీం కోర్టు సీబీఐ, ఈడీకి నోటీసులు జారీ చేసింది. వాదనల తర్వాత నిర్ణయం తీసుకుంటామన్న కోర్టు తదుపరి విచారణను ఆగస్ట్ 20కి వాయిదా వేసింది.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సీఎస్

**మొదటి పేజీ తరువాయి**

ప్రతిబింబించేలా సాంప్రదాయ దుస్తులలో కళాకారులు ఇచ్చే ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని సాంస్కృతిక శాఖ సంచాలకులు హరికృష్ణ తెలిపారు. గుస్సాడి, కొమ్ము కోయ, లంబాడీ, డప్పులు, ఒగ్గు డొల్లు, కోలాటం, బోనాలు కోలాటం, భైండ్ల జమిడికల్, చిందు యక్షగానం, కర్రసాము, కూచిపూడి, భరతనాట్యం, పేర్ని వంటి వివిధ కళారూపాలకు చెందిన వెయ్యి మందికి పైగా కళాకారులు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శనలు ఇస్తారన్నారు. పిల్లలలో దేశభక్తి స్ఫూర్తిని నింపేందుకు వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# రోడ్లపై వరద నీటి నిల్వకు చెక్ పెట్టనున్న బల్దియా



**మొదటి పేజీ తరువాయి**

ట్యాంకుల నిర్మాణాలను చేపడుతోంది. ప్రస్తుతం సిటీలో 3 నుంచి 4 సెంటి మీటర్లకుపై వాన పడితే రోడ్లపై వరద నీరు నిలిచిపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడే పరిస్థితి ఉంది. కొన్నిచోట్ల రోడ్లను కూడా బంద్ చేస్తుంటారు. వాటర్ లాగింగ్ సమస్యకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్ల నిర్మాణానికి ఆదేశించింది. రాజ్ భవన్, సెక్రటేరియట్ వంటి ప్రాంతాల్లో ఇప్పటికే నిర్మాణాలు కొనసాగిస్తోంది. గ్రేటర్ సిటీలో రూ.10 కోట్లతో 50 ప్రాంతాల్లో నిర్మించనుంది. ఇటీవల అసెంబ్లీ సెషన్స్ లోనూ వీటిపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. వానలు పడ్డప్పుడు వెంటనే వరదనీరు తొలగించేందుకు వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్లను నిర్మిస్తున్నట్లు ప్రకటించారు.

**140 లాగింగ్ పాయింట్లు**

బల్దియా పరిధిలో మొత్తం 140 వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం రోడ్లపై వరదనీటిని సకాలంలో క్లియర్ చేయడానికి డీఆర్ఎఫ్ బృందాలు ఎంతో శ్రమించాల్సి వస్తోంది. ఎన్ని చర్యలు చేపట్టిన కూడా నీరు తొలగించేందుకు గంటలపాటు సమయం పడుతుంది. అప్పటి వరకు ట్రాఫిక్ జామ్ లు అవుతుంటాయి. కొన్ని లాగింగ్ పాయింట్ల వద్ద పర్మినెంట్ గా మోటార్లు ఉంచిన రోజులు కూడా ఉన్నాయి. ఇలా ఎన్ని చర్యలు చేపట్టినా కూడా ఇబ్బందులు తొలగడంలేదు. భారీ వర్షాలు కురిస్తే సహాయక చర్యలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవ్వాల్సి ఉంటుంది . విజయవాడ నేషనల్ హైవే ఏరియాలో గంటలపాటు రాకపోకలు నిలిచిపోతుంటాయి. ప్రతిఏటా వాటర్ లాగింగ్ పాయింట్లు పెరుగుతున్నాయే తప్ప సమస్యకు చెక్ పడడం లేదు.

**రెండు విధాలుగా మేలు**

వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్ల నిర్మాణాలతో ప్రధానంగా రెండు రకాల మేలు జరగనుంది. వర్షం పడిన వెంటనే క్షణాల్లో రెయిన్ వాటర్ రోడ్లపై నుంచి ట్యాంకుల్లోకి వెళ్తుంది. వాన తగ్గిన తర్వాత నీటిని తిరిగి భూగర్భంలోకి పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారు. దీంతో ఇటు ట్రాఫిక్ సమస్య చెక్ పడడంతో పాటు గ్రౌండ్ వాటర్ కూడా పెరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ముందుగా కొన్నిచోట్ల నిర్మాణాలు చేపట్టి ఆ తర్వాత సిటీ అంతటా చేపడతామని చెబుతున్నారు. ఇప్పటికే కొన్నింటికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తికాగా, మరికొన్నింటికి కొనసాగుతుంది. మొత్తానికి ప్రభుత్వ నిర్ణయం ఫలితాలను ఇవ్వడమే కాకుండా ఎంత వాన పడినా ట్రాఫిక్ జామ్ లకు చెక్ పడనుంది.

# అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

**హెచ్చరించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**



హైదరాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. జిహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటల ఆక్రమణలను గుర్తిస్తున్నామన్నారు. చెరువుల ఆక్రమణలు అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకరంగా మారుతుందన్నారు ఏవీ రంగనాథ్, త్వరలో ప్రభుత్వం హైడ్రాకు పెద్ద ఎత్తున సిబ్బందిని నియమిస్తుందని చెప్పారు. ప్రజల నుంచి హైడ్రాకు వందల ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. దశల వారీగా హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. ఫస్ట్ ఫేజ్ లో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే పని చేస్తుందన్నారు. చెరువుల ఎఫ్టిఎల్ , బఫర్ జోన్ లో ఎవరుస్థలాలు కొనవద్దని సూచించారు. పార్కు స్థలాలను పరిరక్షించేందుకు ముందుకొచ్చే కాలనీ సంఘాలకు అండగా ఉంటామన్నారు రంగనాథ్, అక్రమంగా అనుమతులు ఇచ్చే అధికారులపై విజిలెన్స్ విచారణ చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తామని చెప్పారు.

# ప్రభుత్వంపై పోరాడడానికి జేఏసీ ఏర్పాటు



**ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవడం లేదు**

**15 రోజుల్లో మా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం**

హైదరాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): గతంలో తెలంగాణ ఉద్యమం జేఏసీ ఏర్పాటు చేశాం.. ఇప్పుడు ప్రభుత్వంపై పోరాడడానికి జేఏసీ ఏర్పాటు చేస్తున్నాం. మేనిఫెస్టోలో పీఆర్సీ, టీఏ, డీఏ అని అన్నారు కానీ 9 నెలలు అయిన ఇంకా ఇవ్వలేదు. ఇప్పటికీ 4 డీఏలు ఇవ్వలేదు. సీఎం మమ్మల్ని కలిసి, మా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. కానీ ఇప్పుడు ఆయన కలిసే పరిస్థితిలో లేడు, ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవడం లేదు. ఒకటవ తేదీన జీతాలు అంటున్నారు, కానీ ఇంకా కొన్ని డిపార్ట్మెంట్ లకు ఒకటవ తేదీన జీతాలు రావట్లేదు. 15 రోజుల్లో మా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం. మా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని ఉద్యోగ జేఏసీ హెచ్చరిక.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# దూరమవుతున్న ఇరుగుపొరుగు

పదేళ్ల పాలనలో ప్రధాని నరేంద్ర మోడీ సాధించిన విజయాలలో అత్యంత ప్రభావవంతమైన విదేశాంగ విధంగా ఒకటిగా భావిస్తూ వస్తున్నాము. అయితే మన విదేశాంగ విధానం మౌలికమైన సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఇటీవల వరుసగా జరుగుతున్న పరిణామాలు వెల్లడి చేస్తున్నాయి. మొదటిసారి ప్రధాని పదవి చేపట్టే సమయంలో పొరుగు దేశాల ప్రధానులను ఆహ్వానించడం ద్వారా పొరుగు దేశాలతో మంచి స్నేహమే తన ప్రాధాన్యత అని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. అయితే, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా మినహా చెప్పుకోదగిన స్నేహితులు లేకుండా పోయారు. ఒక వంక చైనా మన సరిహద్దుల్లో భారీ భూభాగాలను ఆక్రమించుకున్నా నోరు మెదపలేని పరిస్థితుల్లో ఉన్నాం. పాకిస్థాన్‌తో సాధారణ సంబంధాలు సైతం మెరుగుపడే అవకాశం కనబడటం లేదు. అమెరికా ఆగ్రహం గ్రహించిన భారత్ విదేశాంగ మంత్రి గత వారం టోక్యోలో అమెరికా విదేశాంగ కార్యదర్శితో రెండు గంటలకు పైగా భేటీ జరిపి సర్దిచెప్పుకోవాల్సి వచ్చింది. గాజా ఘర్షణలో ఒక వంక ఇరాన్ నుండి చమురు పొందుతూ, మరోవంక ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా చేస్తూ భారత్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదనే విమర్శలు ఎదుర్కొంటున్నది. విదేశాంగ విధానంలో నెలకొన్న ఈ క్లిష్ట పరిస్థితులకు తోడుగా బంగ్లాదేశ్‌లో ఇప్పుడు ప్రభుత్వం మారడంతో భారత్ అతి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

అక్కడ షేక్ హసీనాకు వ్యతిరేకంగా చెలరేగిన నిరసనలు 'భారత్ వ్యతిరేకత'తో ముడిపడటం గమనార్హం. ఆమెకు వ్యక్తిగతంగా భారత్ అండగా ఉంటూ రావడంతో భారత్ జాదర్ మామాబారి, బంగ్లా చారో తరతారీ (బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టండి, మీలో నిజమైన మాతృభూమి భారత దేశం) వంటి నినాదాలు తరచుగా వినిపించాయి. వైద్య కళాశాలలతో సహా బంగ్లాదేశ్ విద్యా సంస్థల్లో చదువుతున్న సుమారు 9,000 మంది భారతీయ విద్యార్థులను ఖాళీ చేయాల్సి వచ్చింది. వారిలో చాలా మంది వేధింపులు, బెదిరింపులకు గురయ్యారు. 2009 నుండి బంగ్లాదేశ్‌తో మన సంబంధాలను అవామీ లీగ్, షేక్ హసీనాలకు పరిమితం చేస్తూ రావడంతో నేడు దౌత్యపరమైన సవాళ్ళను ఎదుర్కొంటున్నాము. మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధినేత్రి బేగం ఖలీదా జియాతో ఢిల్లీకి దాదాపు సంబంధాలు లేవు. ఢాకాలో ఓ బలమైన అధికార కేంద్రంగా ఉన్న ఇస్లామిక్ మితవాద సంస్థగా భావించే జమియాత్ -ఇ- ఇస్లామీతో అసలు సంబంధంలేదు. షేక్ హసీనా సైతం తన రాజకీయ మనుగడకు కొన్ని సమయాలలో జామియాత్ తో చేతులు కలపాల్సి వస్తే, ఖలీదా ఇంకా సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో కాకుండా అధికార పార్టీ, దాని అధినేత్రితో స్నేహానికి దౌత్యం పరిమితం కావడంతో ఇప్పుడు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. మయన్మార్‌లో సైతం అటువంటి పొరపాటే చేశాం. బంగ్లాదేశ్‌ను ఆర్థికంగా అభివృద్ధి చేయడంతో పాటు భారత్‌తో బలమైన సంబంధాలను మెరుగుపరచుకోవడంతో హసీనా ప్రభుత్వం భారత్‌కు భారీ ఉపశమనం కలిగించింది. చైనా, పాకిస్తాన్, మయన్మార్ సరిహద్దులపై దృష్టి సారిస్తూ 4,000 కిమీకు పైగా గల బంగ్లాదేశ్ సరిహద్దు గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేకుండాపోయింది. పైగా, హసీనా అందించిన మద్దతు కారణంగా ఈశాన్య రాష్ట్రాలలో వేర్పాటువాద, తీవ్రవాద సంస్థలను కట్టడి చేయగలిగాము. బంగ్లాదేశ్ కేంద్రంగా భారత్‌లో తీవ్రవాద, ఉగ్రవాద, అక్రమ రవాణా, నకిలీ నోట్ల రవాణా వంటి కార్యకలాపాలు సాగిస్తున్న వారిని చాలా వరకు కట్టడి చేయగలిగాము. అయితే, ఇప్పుడు కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం భారత్ పట్ల సానుకూలంగా ఉండే అవకాశం లేదు. పైగా, చైనా, పాకిస్తాన్ ప్రభావంతో భారత్‌ను 'వ్యతిరేక' దేశంగా పరిగణించే అవకాశం ఉంది. తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా పదవీ బాధ్యతలు చేపట్టడానికి ముందే 'బంగ్లాదేశ్‌లో హింస తన అంతర్గత వ్యవహారమని భారత దేశం చెప్పినప్పుడు బాధపడ్డాను' అంటూ పేర్కొన్న ముహమ్మద్ యూనుస్ భారత్ పట్ల ఏవిధంగా వ్యవహరించగలరో ఊహించడం కష్టం కాబోదు. షేక్ హసీనాకు ప్రధాన రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ ప్రధాని ఖలీదా 'అవామీ లీగ్ పాలనలో భారతదేశంతో కుదుర్చుకున్న అన్ని ఒప్పందాలు పరిశీలన, సమీక్షకు లోబడి ఉంటాయి'అని బహిరంగంగా చెప్పడంతో రెండు దేశాల మధ్య సంబంధాలకు ప్రమాద ఘుడియలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల మోడీ- హసీనా ప్రకటించిన పలు కనెక్టివిటీ ప్రాజెక్టల భవిష్యత్తును ప్రశ్నార్థకం కానుంది. ఈ ప్రాజెక్టలను కొత్త ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేయనప్పటికీ వాటి అమలు మందగించే అవకాశం ఉంది. అదానీ గ్రూప్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం వంటి కొన్ని కీలకమైన భారతీయ ప్రైవేట్ సంస్థలతో కుదిరిన ఒప్పందాలు సైతం గట్టి ఎదురుగాలిని ఎదుర్కోవచ్చు. ఈ సంక్షోభం నుండి భారత దేశం తీసుకోగల ఒక పాఠం ఏమిటంటే విదేశాంగ విధానం వ్యక్తులు, కౌగలింతలు, భారీ ప్రచారాలకు పరిమితం కాకుండా రెండు దేశాల ప్రజల విశ్వాసం పొందే విధంగా ప్రయత్నం జరగాలనే అంశాన్ని స్పష్టం చేస్తుంది. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ పట్ల మితిమీరిన స్నేహం ప్రదర్శించడం సైతం రెండు దేశాల మధ్య అనేక సమస్యలు కలిగించింది. వ్యక్తి కేంద్రంగా జరిగే దౌత్యసంబంధాలు ఇంగ్లాండ్, జర్మనీ వంటి దేశాలతో కూడా సమస్యలు కల్పించనున్నాయి. తాత్కాలిక దేశాధినేత యూనస్‌ను అభినందిస్తూ ప్రధాని మోడీ చేసిన ప్రకటనలో సైతం ఆ దేశంలోని మైనారిటీలు, ముఖ్యంగా హిందువుల రక్షణ పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం హసీనా ప్రభుత్వంలో సైతం కొనసాగింది. ఆమె ఒక వంక భారత దేశంతో స్నేహితంగా ఉంటున్నా అక్కడ తన మనుగడ కోసం మితవాద సంస్థలతో ఉదారంగా వ్యవహరిస్తూ వచ్చారు. హసీనా అనుసరించిన భారత్ అనుకూల విధానాలు కారణంగా భారత్ ఆర్థికంగా సైతం ఎన్నో ప్రయోజనాలు పొందింది. బంగ్లాదేశ్‌తో కొన్నేళ్లుగా జరుపుకొంటున్న ట్రాన్సిట్, ట్రాన్స్‌షిప్‌మెంట్ ఒప్పందాలు భారతదేశానికి ఒక వరంలా వచ్చాయి. ఇది ఇప్పుడు బంగ్లాదేశ్ అంతటా రైలు, రహదారి, జలమార్గాల ద్వారా ప్రధాన భూభాగం నుండి ఈశాన్యానికి సరుకులను రవాణా చేసేందుకు అవకాశం ఏర్పడింది. ఈ ఒప్పందాలు జరిగే వరకు, ఈశాన్యానికి భారతదేశానికి ఏకైక లింక్ పశ్చిమ బెంగాల్‌కు ఉత్తరాన ఉన్న సిలిగురి కారిడార్ గుండా ఉంది.

# సాధారణ ప్రజానికంతో సామాన్యుడిలా ఎమ్మెల్యే

### హంగు ఆర్భాటం లేకుండా వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పెబ్బేరు, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత రోజుల్లో చిన్నచిన్న లీడర్లే పది మంది కార్యకర్తలను ఉంచుకుని హడావుడి చేస్తుంటారు. అలాంటిది ఓ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయినప్పటికీ ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా సాదాసీదాగా జీవనం సాగిస్తుంటారు. ఆయన ఒక ఎమ్మెల్యే హంగు ఆర్భాటం నేను ఎమ్మెల్యే నన్నా అహంభావం ఆయనలో మచ్చుకైన కనిపించవు. సాధారణ ప్రజానికంతో సామాన్యుడిలా కలిసిపోతాడు. ఆయనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, పెబ్బేరు మండలంలో ఆదివారం జరిగిన పలు వివాహా వేడుకల్లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. ఇంత సాదాసీదాగా ఉంటాడా మన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గతంలో ఉన్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దగ్గరకు కూడ రానియ్యకుండే,ఈ ఎమ్మెల్యే ఇంత మంచోడా, అందర్నీ కలవేలుపుగా పలకరిస్తాడు అని



రంగాపురం గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను చూసేందుకు, ప్రజలు ఎగబడి పోయారు. ప్రజలతో మమేకమే ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి వనపర్తి ఎమ్మెల్యేగా రావడం వనపర్తి నియోజకవర్గానికి శుభసూచకమని ప్రజలు అంటున్నారు.

# సర్కారు భూముల రక్షణే ధ్యేయం



### రెవెన్యూ ఇన్స్పెక్టర్

జవహర్ నగర్, ఆగస్టు 12 ( తీన్మార్ న్యూస్): సర్కారు భూముల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కబ్జాదారుల చెర నుంచి కాపాడేందుకు రక్షణగా కంచెలు ఏర్పాటు చేస్తున్నామని కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. జవహర్నగర్ కార్పొరేషన్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను సోమవారం తహశీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పేదలకు అమ్ముతూ మోసం చేస్తున్న అక్రమార్కులను వదిలిపెట్టబోమని, ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కాశీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణ్ పేట, జిల్లా 12 (తీన్మార్ న్యూస్): అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపీ మల్లికార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు, నిర్వహించిన ర్యాలీలో నారాయణ్ పేట ఎమ్మెల్యే, పర్ణికా రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, ప్రశాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ పరిధిలోని కృష్ణ బ్రిడ్జి తైరోడ్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రం వరకు రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వెలుగు జ్యోతిని వెలిగించి రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర బైక్ ర్యాలీని ప్రారంభించారు. మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పర్ణికా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది అని అన్నారు.





# బాధితుల దగ్గరికే సీఎంఆర్ఎఫ్ సహాయ నిధుల చెక్కులు



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ సహాయ నిధులను మన వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాను ప్రకారం సీఎం రిలీఫ్ ఫండ్ బాధితుల ఇంటి దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలు ఇవ్వడం జరిగింది. మోత్కల వీరేందర్ కు సీఎంఆర్ఎఫ్, చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వెంకటస్వామి, సింగల్ విండో డైరెక్టర్ నరేష్, కుమార్ పుల్లన్న యాదవ్, టైలర్ రవి, కురుమూర్తి, టిఎంఆర్ నాయకులు, ఏస్.రాఘవేందర్, రామంజి, ఉషన్న,బోయ స్వామి, నీలం రవి, రాజశేఖర్,మేస్త్రి కృష్ణయ్య, జావేద్, దుబ్బ కృష్ణయ్య, సూర వెంకటస్వామి, చిన్న మన్నెం,హనుమంతు, సాయిబాబా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, హాస్టల్ వసతి గృహాలను సోమవారం తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షుడు. విజయ్ యాదవ్ సందర్శించి, విద్యార్థులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ యాదవ్ మర్యాదపూర్వకంగా ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు నాగవసంత ను కలిసి మాట్లాడారు. బాలికలకు పౌష్టికాహారాల్లో లోపాలు లేకుండా నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారాలను అందించాలని వారు కోరారు. విద్యార్థునులకు అత్యాధునిక వసతులతో కూడిన విద్యలను బోధించాలని వారు సూచించారు. విద్యార్థినులకు ప్రభుత్వం నుండి జారీ చేసిన పుస్తకాలను దుస్తులను పంపిణీ చేశారా అని విద్యార్థులను అడగడం జరిగింది. వర్షాలదృష్ట ముందస్తు అప్రమత్తతతో పాఠశాల పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగిస్తూ శుభ్రపరచుకోవాలని వారు సూచించారు. ఈ



కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా సభ్యులు హర్షవర్ధన్ గౌడ్ రవి నాయక్ శేఖర్ మాధవ్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆశీర్వదించండి

### కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కృష్ణ కాంత్

ఆత్మకూర్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఆత్మకూరు యువజన కాంగ్రెస్ నాయకుల కృష్ణ కాంత్ ను ఆశీర్వదించాలని విలేకరుల సమావేశంలో ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి బిడ్డను కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కృషి కోసం ఎంతగానో



కృషి చేశానని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పార్టీకి కట్టుబడి ఉంటానని మక్తల్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఎంతగానో రెయిన్ పగలు శ్రమించి వాకిటి శ్రీహరి గెలుపు కోసం శ్రమించాను. కావున ఇట్టి విషయాన్ని స్థానిక యువకులు గమనించి జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలో నన్ను ఆశీర్వదించాలని ఆయన సందర్భంగా కోరారు.

# మక్తల్ లో రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ

### ర్యాలీని ప్రారంభించిన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి

ఆత్మకూర్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపీ మల్లికార్జున్ కార్గే ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నాయకత్వంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ పరిధిలోని కృష్ణ బ్రిడ్జి తైరోడ్ నుండి నారాయణపేట జిల్లా కేంద్రం వరకు రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వెలుగు జ్యోతిని వెలిగించి రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మాజీ



మండల అధ్యక్షులు రహమతుల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన యువకుడు

### శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

మక్తల్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం పరిధిలోని ఉట్కూరు మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి భార్య రమాదేవి (గర్భిణీ స్త్రీ) నారాయణపేట జిల్లా కేంద్రంలోని అక్షిత రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అక్కడ వైద్యులు బి నెగిటివ్ రక్త దానం కావాలని కుటుంబ సభ్యులకు తెలియజేయగా కుటుంబ సభ్యులు ఉట్కూరు



గ్రామానికి చెందిన శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతనపల్లి శివ ప్రసాద్ రెడ్డి కి సమాచారం ఇవ్వగా వారు తిప్రాస్ పల్లి గ్రామానికి చెందిన శక్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు కావలి నరసింహులు తెలుపగా వారు బి నెగిటివ్ బ్లడ్ ఇస్తానని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన నరసింహులను శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ అభినందించారు.

# భవన నిర్మాణ కార్మికులకు తక్షణమే భృతి చెల్లించాలి

### సిఐటియు డిమాండ్

అమరచింత, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలోని అమరచింత నాగవరం, కల్వరాల, చెన్నారం గ్రామాలలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి తరపున 15 రోజులపాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ప్రధానం చేసిన అధికారులు. శిక్షణ కాలంలోభృతి కింద ప్రతి ఒక్కరికి. ఇవ్వాల్సిన 4500 భృతి డబ్బులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ భవన నిర్మాణం అధర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. అజయ్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడువనపర్తి జిల్లా కేంద్రం లో పై సమస్య పరిష్కారం కొరకు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వనపర్తి జిల్లా లో 500 మంది లేబర్ కార్డ్ కలిగిన వారికి 15 రోజుల శిక్షణ అనంతరం. సర్టిఫికెట్స్ ఇచ్చి అధికారులు చేతులు



దులుపు కున్నా రని. కానీ శిక్షణ కాలం లో యివ్వాల్సిన డబ్బులు ఏడాది అయిన చెల్లించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ACL ALO లు స్పందించి డబ్బులు విడుదల చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, దుర్గ, జ్యోతి, సువార్తమ్మ, సువర్ణ, శారమ్మ,శేఖర్.అయిబ్, సుదర్శన్.తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

## ముఖ్య అతిథులుగా మేయర్, కార్పొరేటర్, సీనియర్ నాయకులు హాజరు



జవహర్ నగర్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 డివిజన్, ప్రగతి నగర్ కాలనిలో ఆదివారం, శ్రావణమాసంలో వైభవంగా బోనాల పండుగ జరుపుకున్నారు. మొదట నల్ల పోచమ్మ, ఎల్లమ్మ గ్రామ దేవతలను దర్శించుకుని బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సదానందం అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ కోటేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన ప్రగతి నగర్ వాసులే కాకుండా జవహర్ నగర్ ప్రజలందరి మీద ఉండాలని అమ్మవారు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉంచాలని కోరినట్లు తెలిపారు. అనంతరం కార్యదర్శులు శ్రీనివాస్, కుమారస్వామి మాట్లాడుతూ బోనాల పండుగకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, వారి సహాయ సహకారాలు అందించారని, భారీ ఎత్తులో కార్యక్రమాన్ని జరుపుకొనుటకు సహకరించిన కాలనీ వాసులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో బోనాల పండుగ అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ప్రణాళిక రూపకల్పన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాల నరసింహ, ప్రకాష్ అధ్యక్ష ఉపాధ్యాయులు, కార్యదర్శులు శ్రీనివాస్ లక్ష్మీబాయి, కుమారస్వామి కోశాధికారి యాదగిరి, కమిటీ సభ్యులు గణేష్, జోజీ, శ్రీనివాస్, ప్రసాద్, బద్రి, వెంకటేష్, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వచ్చే బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లోకల్ బడి పి. శ్రీజ, అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్లో పెట్టవద్దని, వారం వారం ఫిర్యాదులు పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 35, పింఛన్లకు సంబంధించినవి 08, 2 బి హెచ్ కే సంబంధించినవి 02, ఉద్యోగాలకు సంబంధించి 05, దళిత బందుకు సంబంధించి 10, ఇతర శాఖలకు సంబంధించినవి 22 మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డిఓ సంపత్ రావ్ డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డీసీఎస్ఓ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, సిపిఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడ ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలు, అవినీతిని గుర్తించి ప్రజావాణిలో వినతి అందించిన అఖిలపక్ష ఐక్యవేదిక



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): ప్రజలు కట్టిన పన్నులు జనరల్ ఫండ్ గా జామ చేస్తారు కానీ అలాంటి జనరల్ ఫండ్ త్రాగునీటి అవసరాలకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలి. కానీ వనపర్తి మున్సిపాలిలో జనరల్ ఫండ్ దారి మల్లుతుందని గుర్తించిన ఐక్యవేదిక. సోమవారం జిల్లా కలెక్టర్ కి పలు అంశాలు పై ఫిర్యాదు చేశారు. వాటిలో మిషన్ భగీరథ నీరు సరఫరా చేసే ఆర్డబ్ల్యూఎస్ లో మున్సిపల్ సిబ్బంది పనిచేయడం. ప్రజా ప్రతినిధులు కమీషనర్ ఇళ్లల్లో మున్సిపల్ సిబ్బందిని వాడుకోవడం చట్టవిరుద్ధమని, ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించిన ఇద్దరికీ 10 లక్షలు మున్సిపాలిటీ నుండి కేటాయించడం చట్ట ప్రకారం సరైనదా, రామనుపాడు నుండి ప్రతిరోజూ నీరు సరఫరా అవుతున్నా ట్యాంకర్ల పేరుతో లక్షలు బిల్లులు చేసుకోవడం. లీకేజీల పేరుతో 15 ఫైనాన్స్ నుండి లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి సామాను తెప్పించి అవి ఉండగానే మళ్లీ చీటీల పేరుతో పలు షాపుల్లో సామాను తెప్పించుకున్నట్లు బిల్లులు చేసుకోవడం. ప్రతిరోజు నీరు వస్తున్నా బోర్ల పేరుతో మోటర్లు పేరుతో లక్షల లక్షలు బిల్లులు చేసుకోవడం ఆర్డబ్ల్యూఎస్ వారు మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తున్నా మున్సిపాలిటీ నుండి అధిక మొత్తంలో బిల్లులు పెట్టడం వెనక అవినీతి ఉందనేది సత్యం కనుక వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని అఖిలపక్ష ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, తీన్మార్ మల్లన్న సంఘం జిల్లా ప్రెసిడెంట్ విజయ్ యాదవ్, బీ.జే.వై.ఎం టౌన్ ప్రెసిడెంట్ రవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, నాయకులు బోడ్డుపల్లి సతీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణతా అభియాన్ కార్యక్రమలక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): సంపూర్ణతా అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో నీతి అయోగ్ యాస్పిరేషనల్ బ్లాకుగా గుర్తించిన మారుముల మండలాలైన పలిమెల, మహాముత్తారం మండలాలలో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుక బడిన మండలాల లైన పలిమెల, మహాముత్తారం మండలాల లను నీతి అయోగ్ యాస్పిరేషనల్ బ్లాకులుగా గుర్తించడం జరిగిందని అన్నారు. యాస్పిరేషనల్ బ్లాకుగా గుర్తించిన మండలాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రెండు మండలాలలోని ప్రజలకు వైద్య సేవలు అందించాలని, 35 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. బిపి, మధుమేహం థైరాయిడ్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రాల ద్వారా పోషకాహారం అందించాలని తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడి లలో కూరగాయల మొక్కలు పెంచాలని, ఆర్.ఓ ప్లాంట్ ద్వారా పరిశుద్ధమైన నీరు అందించాలని గర్భిణీల, చిన్నపిల్లల బరువు ప్రతి నెల తనిఖీలు నిర్వహించి పౌష్టిక ఆహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయాలనీ తెలిపారు. చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలని నాణ్యమైన విద్య బోధన అందించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారు లు మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు జరిపాలని భూసారాన్ని బట్టి అనువైన పంటల గురించి, డిమాండ్ ఉన్న పంటలను సాగుచేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి కల్పనల పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. యాస్పి రేషనల్ బ్లాక్ మండలాలలో ఈ నెల 25 వ తేది వరకు 80 శాతం అన్ని కార్యక్రమాల్లో ప్రగతి రావాలని అట్టి నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, సీపీఓ శామ్యూల్ తో పాటు రెండు మండలాలకు చెందిన యాస్పి రేషనల్ బ్లాక్ ఫెలోస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**పాఠశాల, వసతి గృహాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి**

**వారంలో ఒక్కసారి వసతి విద్యార్థుల గదులను పరిశీలించాలి**

**జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో దిశా నిర్దేశం మంత్రి సీతక్క**




ములుగు, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): పాఠశాలల వసతి గృహాలలోని విద్యార్థులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిరంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాలల పరిశుభ్రత, వసతి గృహాల నిర్వహణ, మాదకద్రవ్యాలను నిరోధించడం, అనే అంశాలపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు విద్యార్థులను సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని కళాశాల పాఠశాల వసతి గృహాల పరిసరాలు నిరంతరం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని వారంలో ఒకసారి ప్రత్యేకంగా వసతి గృహంలో ఉండే విద్యార్థులకు గదులను ప్రత్యేకంగా తనిఖీ చేసి వసతి గృహాల నిర్వహణను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీటి ద్వారా వచ్చే అనర్థాలపై ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని, ఎక్కడైనా విద్యార్థులు తప్పుదోవ పడుతున్నారని అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత పాఠశాల పరిసరాలను వసతి గృహాలను అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వసతి గృహాలలో దోమలు ఈగలు మురికి నీరు నిలవకుండా చూడాలని, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి సమయంలో వసతి గృహాలలో లైట్లు ఉండే విధంగా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజతో కలిసి ప్రతిజ్ఞ చేసి గంజాయి మరియు కల్తీ కల్లు నిర్మూలిద్దాం మన సమాజాన్ని కాపాడుకుందాం అనే పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవీందర్, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన, డి ఎం హెచ్ ఓ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 349 దరఖాస్తులను స్వీకరించారు

**శాఖల వారీగా ఉన్న వివరాలు**

మున్సిపల్ శాఖ (18), భూ సర్వే (05), డి.ఈ.ఓ (02), మెడికల్ హెల్త్ %d% ఫ్యామిలీ వెల్ఫేర్ (02), జిల్లా పంచాయతీరాజ్ (03, ఏస్.సి డెవలప్మెంట్ (దళిత బంధు- 182) , ఆర్.డి.ఓ ఆఫీసులకు పరకాల (13), హనుమకొండ (11), తహశీల్దార్ కర్యాలయానికి ధర్మసాగర్ (03), కాజీపేట (07) , హాసన్ పర్తి (11) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి, డి.ఆర్.ఓ వై.వి గణేష్, డి.ఆర్.డి.ఓ పి.డి నగా పద్మజ తో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపల్, భూ సర్వ్, ల్యాండ్ రీకార్డ్స్ రెవెన్యూ పరిధిలోని వచ్చిన అన్ని సమస్యల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, వారి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి, డి.ర్.ఓ వై.వీ గణేష్, హనుమకొండ ఆర్.డి.ఓ వెంకటేష్, డి.ఆర్.డి.ఏ పి.డి నగా పద్మజ, సివిల్ సప్లైస్ అధికారి వసంత లక్ష్మి, ఎడ్యుకేషన్ సూపరింటెంట్ శ్రీనివాస్ మరియు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలోని దరఖాస్తులకు సత్వర చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 43 దరఖాస్తులు ప్రజావాణి లో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో మత్తు పదార్థాలు నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా



వరంగల్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో కలెక్టర్ డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ప్రొటోకాల్ అనుసరించి సీటింగ్ ఏర్పాట్లను, స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ ముఖ్య అతిథితో జాతీయ పతాక ఆవిష్కరణ ఉన్నందున ఇందుకు సంబంధించి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు విచ్చేసే ఆహూతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్స్, తాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు సీజేయలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ. కృష్ణ వేణి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, పోలీస్ అధికారులు, వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞప్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా సూచనలు అందించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 265 విజ్ఞప్తులను అదనపు కలెక్టర్ డిఆర్డిఏ పిడి కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కృష్ణ వేణి లతో కలిసి స్వీకరించారు. అందులో 70 రెవెన్యూ శాఖకు, 159 ఎస్సి కార్పొరేషన్ కు, 4 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, 3 డిపిఓ, 3 నర్సంపేట మెడికల్ కళాశాల, మిగిలిన శాఖలకు ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చాయి. ఈ ప్రజావాణిలో అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, (స్థానిక సంస్థల), రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి ప్రజల వద్ద నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ(60), ఈడీ ఎస్.సి కార్పొరేషన్ (66), జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ(23),జిల్లా పంచాయతీ శాఖ(2),జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(8), ఇతర శాఖలకు సంబంధించిన మొత్తం(188) ధరఖాస్తులు వచ్చాయని, సంబంధిత అధికారులకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, ఏ.డి సర్వేల్యా%శీ%డ్స్ అధికారి నరసింహమూర్తి, బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

## సీఎం రేవంత్ రెడ్డి పిలుపునకు టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలత



హన్మకొండ, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. యంగాన్ కార్పొరేషన్ ఛైర్మన్ కియాక్ సంగ్ కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

# ఏటీఎం కార్డులా తెలంగాణ కొత్త రేషన్ కార్డు..!?



హైదరాబాద్: తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి రేవంత్ సర్కార్ విప్లవాత్మక మార్పుకు నాంది పలకనున్నట్లు తెలిసింది. కొత్త రేషన్ కార్డుల జారీలో పాత పద్ధతికి స్వస్తి పలకాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఇకపై పాత కార్డుల మాదిరిగా కాకుండా స్వైప్ కార్డుల తరహాలో ఉండనున్నట్లు వార్తలొస్తున్నాయి. స్వైప్ కార్డుల తరహాలో ఈ కొత్త రేషన్ కార్డులను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. కార్డ్ స్వైప్ చేసి షాపింగ్ చేసినంత సింపుల్?గా, ఏటీఎంలో కార్డు పెట్టి డబ్బులు తీసుకున్నంత సులభంగా ఇకపై తెలంగాణలో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఒక ఐడీ కార్డు పరిమాణంలో ఉండే స్వైపింగ్ కార్డులను రూపొందించి అందులో ఒక చిప్?ను అమర్చాలని ప్రభుత్వం డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ కొత్త రేషన్ కార్డును స్వైప్ చేయగానే చిప్ యాక్టివేట్ అయ్యేలా కార్డును డిజైన్ చేయనున్నారు. చిప్ యాక్టివేట్ అయిన క్షణాల్లోనే రేషన్ కార్డు లబ్ధిదారుడి వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు.. పూర్తి సమాచారం మానిటర్‌లో డిస్‌ప్లే అవుతుంది. ఈ విధానం అమల్లోకి వస్తే రేషన్‌లో మోసాలను అరికట్టడంతో పాటు డూప్లికేషన్ అవకాశాలు తక్కువగా ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది.ఏటీఎం కార్డుల తరహాలో ఉండే ఈ తరహా డిజిటల్ రేషన్ కార్డ్స్ విధానం హర్యానాలో విజయవంతంగా అమలైంది. యూపీలో బార్ కోడ్ తరహాలో రేషన్ కార్డుల విధానం అమల్లో ఉంది. ఒడిశాలో ఏటీఎం తరహాలో ఉండే రేషన్ కార్డులను ప్రవేశపెట్టడానికి అక్కడి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్రెయిన్ ఏటీఎంల పేరుతో ఒడిశాలో ఈ తరహా కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. తెలంగాణలో చాలా కాలంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో లక్షలాది మంది వీటి కోసం నిరీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. రేషన్ కార్డు, హెల్త్ కార్డులకు అర్హతలు, విధివిధానాలపై ప్రభుత్వం ఇటీవల చర్చించింది. వార్షికాదాయ పరిమితి పైనే ప్రధానంగా చర్చ జరిగింది. ఈ రెండు కార్డుల జారీ కోసం ఇటీవలే ఉత్తమ్ కుమార్ ఛైర్మన్‌గా ముగ్గురు సభ్యుల సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ తొలి సమావేశం ఈ మధ్యే జరిగింది. కొత్త కార్డుల జారీకి దరఖాస్తులు ఎప్పటి నుంచి స్వీకరించేది.. జారీ ప్రక్రియపై త్వరలో విధివిధానాలను జారీ చేయనున్నారని తెలుస్తోంది.అంతేకాదు..స్వైప్ కార్డుల తరహాలో రేషన్ కార్డు రూపకల్పనకు, చిప్‌తో అనుసంధానించే ప్రక్రియకు సంబంధించి సాఫ్ట్‌వేర్ నిపుణులతో సబ్ కమిటీ చర్చించింది. ఈ తరహా కార్డుల రూపకల్పనకు, జారీకి సంబంధించి సాధ్యాసాధ్యాలపై చర్చ జరిగింది. కొత్త రేషన్ కార్డులను స్వైప్ కార్డుల తరహాలో తీసుకురావొచ్చని సాఫ్ట్‌వేర్ నిపుణుల బృందం ప్రభుత్వానికి స్పష్టం చేసింది. దీంతో.. ఇక ఈ ఆలోచనను వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లి లబ్ధిదారులకు రేషన్ స్వైప్ కార్డులను అందించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో ఐడిఓసి కార్యాలయపు సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు వివిధ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయాలని జిల్లాలలో పలు సందర్భాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సిబ్బంది జాభితా అందచేయాలని అన్నారు. ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు అంబేద్కర్ స్టేడియంలో పకడ్బందీగా చేయాలన్నారు. జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో, డిఆర్డీఓ ను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో దేశ భక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంను పరిశీలించారు. వర్షం కారణంగా నీరు నిల్వ ఉండకుండా గ్రావెల్ తో నింపాలని మున్సిపల్ అధికారులను, విద్యుత్ సరఫరా అందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మొయినుద్దీన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వాలు పని చేయాలి

- శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి
- టీఎస్‌యూటీఎఫ్ స్వర్ణోత్వవాల సందర్భంగా సదస్సు





సూర్యాపేట: రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వాలు పనిచేసినప్పుడే అందరికీ సమ న్యాయం జరుగుతుందని ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) సూర్యాపేట జిల్లాశాఖ ఆధ్వర్యంలో '50 ఏండ్ల ఉపాధ్యాయ ఉద్యమం %-% యూటీఎఫ్ ప్రస్థానం' అంశంపై జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. 1974 ఆగస్టు 10వ తేదీన చారిత్రక అవసరంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఏర్పడిందని తెలిపారు. సుదీర్ఘమైన పోరాటాలు, నిరంతర ప్రాతినిధ్యాలు చేసి విద్యారంగంలో అనేక సమస్యలను పరిష్క రించడంలో నిక్కచ్చిగా ఉద్యమాలు చేపట్టినట్టు తెలిపారు. తత్ఫలితంగా రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన, అప్రెంటీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ రద్దు, టైమ్ స్కేల్ అమలు లాంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో యూటీఎఫ్ పెద్దన్న పాత్ర పోషించిందని కొనియాడారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు, పీడీఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితంగా అనేక విద్యారంగ సమస్యలను పరిష్కరించుకున్నట్టు తెలిపారు. యూటీఎఫ్ నిరంతరం ఉపాధ్యా హక్కులు, బాధ్యతలే రెండు నేత్రాలుగా.. సంఘ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు మధ్యాహ్న భోజనం రేట్లను పెంచాలని కోరారు. మోడల్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు, పదోన్నతులు జరిపేలా చూడాలని తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ పే అమలు చేయాలన్నారు. కొత్త పీఆర్సీ రిపోర్టును వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి, కె.అరుణ భారతి, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సీహెచ్.వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, ఎం.నాగేశ్వర్‌రావు, బి.ఆడం, వి.రమేశ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.సాంబయ్య, సభ్యులు సీహెచ్.రమేష్, అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఆర్.శ్రీను, సోషల్‌మీడియా కన్వీనర్ డి.శ్రీనివాసచారి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి.ఆనంద్, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడలను ప్రారంభించిన కలెక్టర్



జనగామ, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ధర్మకంచలోని మినీ స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏర్పాటు చేసిన క్రీడలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం ప్రారంభించారు. జిల్లా స్థాయి అధికారులకు సిబ్బందికి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్ క్రీడలను పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాటులను కలెక్టర్ పరిశీలిస్తూ పటిష్టంగా చేపట్టాలని అన్నారు.పారిశుద్ధ్యం మెరుగుపరుస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి పార్థసారథి, ఆర్డీవో కొమరయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ డ్యాం క్రస్ట్ గేట్లు మూసివేత..



నల్లగొండ : నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను అధికారులు నిలుపుదల చేశారు. సోమవారం మధ్యాహ్నం వరకు 18 గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అనంతరం అన్ని గేట్లను మూసివేశారు. మధ్యాహ్నం వరకు క్రస్ట్ గేట్ల ద్వారా 1.43 లక్షల క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8,541 క్యూసెక్కులు, కుడికాలువకు 3937 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా 29,273 క్యూసెక్కుల నీటిని వదిలారు. కాగా, నాగార్జునసాగర్ పూర్తి నీటిమట్టం 590 అడుగులకుగాను ప్రస్తుతం 588.80 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా గరిష్ఠ నీటినిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 305.46 టీఎంసీలులు ఉన్నాయి.

**సాగర్‌లో ఏపీ అధికారుల దౌర్జన్యం..**

నాగార్జునసాగర్ డ్యామ్ పైనుంచి క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి ఏర్పాటు చేసిన గేటు తాళాన్ని ఆంధ్రా అధికారులు ధ్వంసం చేశారు. క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి అనువుగా కొన్నేండ్ల క్రితం వాక్‌వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. దానికి ఆంధ్రా, తెలంగాణ రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేయగా నిర్వహణ పూర్తిగా తెలంగాణ అధికారులు చేపడుతున్నారు. ఆదివారం ఆంధ్రాకు సంబంధించిన సుమారు 20 మంది అధికారులు ఏపీ సీఎం పేషీ నుంచి వచ్చారు. వాక్‌వే బ్రిడ్జి గేట్‌కు తాళం వేసి ఉండటంతో తెలంగాణ ఎన్నెస్పీ అధికారులను తాళం చెవి అడిగారు. దాంతో వారు కొంత సమయం పడుతుందని చెప్పడంతో ఆంధ్రా అధికారులు దౌర్జన్యంతో గేట్ తాళం పగులగొట్టి వాక్‌వే బ్రిడ్జి మీదికి వెళ్లిపోయారు. 13వ గేట్ వరకు తమ ఆధీనంలో ఉన్నదంటూ తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలంగాణ ఉద్యోగులు వాపోతున్నారు. డ్యామ్‌పై కంట్రోల్ రూమ్ 26వ గేట్ అవతల ఉన్నదని అక్కడికి వెళ్లి డ్యూటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫొటోలు, వీడియోలు ఉన్నతాధికారులకు పంపించినట్టు సమాచారం. ఈ ఘటనపై ఈఈ మల్లికార్జునరావును వివరణ కోరగా ఆంధ్రా అధికారులు తాళం పగులగొట్టిన విషయం తన దృష్టికి వచ్చిందన్నా రు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్య లు తీసుకుంటామని తెలిపారు. డ్యామ్‌పై పహారా కాస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆంధ్రా నుంచి ఎవరు వచ్చినా అనుమతిస్తున్నది.

# అమరచింతలో హర్ ఘర్ తిరంగా యాత్ర

## ప్రతి పౌరుడు జాతీయ భవం కలిగి ఉండాలి

## అమరచింత మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో



అమరచింత, ఆగస్టు 12 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా అమరచింత మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహానుభావుల విగ్రహాలను శుభ్రపరిచి అట్టి పరిసరాల ప్రాంతాలలో చెత్త చెదారాలను తొలగించి విగ్రహాలను శుభ్రం చేశారు. అనంతరం మహనీయుల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు, తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా వారు అన్నారు.

బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, బీజేవైఎం నాయకులు మెరువ రాజు, గొల్ల శ్రీనివాస్, బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జ్ రాకేష్ శెట్టి, అనిల్, నరాల సిద్దు, భీమ్సేన్ ,కామ భరత్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు అర్జున్ కుమార్, కొంగరిస్ కృష్ణమూర్తి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కార్డు కోసం కసరత్తు


హైదరాబాద్: ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యారోగ్యశాఖ కసరత్తు చేస్తున్నది. ఆరోగ్య శ్రీ కార్డుల ఎంపికకు మార్గదర్శకాల తయారీ కోసం త్వరలోనే ఓ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీ మార్గదర్శకాలను తయారు చేయనున్నది. ఎవరిని అర్హులుగా ఎంపిక చేయాలి? పాత కార్డుల అప్‌డేట్, కొత్త పేర్ల ఎంట్రీ, సవరణలు వంటి అంశాలపై ఈ కమిటీ అధ్యయనం చేయనున్నది. దీంతో పాటు రేషన్ కార్డుతో లింక్ కట్ చేస్తూ అందరికీ స్కీమ్ వర్తించేలా నిబంధనలు ఎలా ఉండాలి? అనే అంశాలపై ఈ కమిటీ స్పష్టమైన మార్గదర్శకాలను తయారు చేస్తుందని అధికారులు చెప్తున్నారు. దీంతో పాటు కొత్త వ్యక్తులను గుర్తించేందుకు ఎలాంటి క్రైటేరియాను పొందుపరిచాలి? అనే అంశంపై కూడా స్పష్టత ఇవ్వనున్నారు. ఆరోగ్యశాఖ తయారు చేసే నివేదిక ప్రభుత్వానికి అందజేయనున్నారు. సీఎం అప్రూవల్ తర్వాత ప్రక్రియ మొదలవుతుందని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకోకుండా బీపీఎల్(బిలో పవర్టీ లైన్) కుటుంబాలను ఇన్‌కమ్ సర్టిఫికేట్ ద్వారా గుర్తిస్తూనే, ఫీల్డ్ లెవల్ కమిటీ ద్వారా ఎంక్వయిరీలు చేయించనున్నారు. ఆయా ఫ్యామిలీ ఆర్థిక పరిస్థితి ఏమిటీ? వంటి అంశాలపై కూడా సర్కార్ ఆరా తీయనున్నది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల పై చిలుకు ఆరోగ్యశ్రీ కార్డుల కోసం వెయిట్ చేస్తుండగా, మరో 11 లక్షల దరఖాస్తులు మెంబర్ అడిషన్(అదనపు సభ్యులు చేర్పులు) కోసం పెండింగ్‌లో ఉన్నట్టు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే




కార్డులు ఉన్నాళ్లకు అప్‌డేట్ చేస్తూనే, కొత్త కార్డులను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54,45,658 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులుండగా, 35,50,496 స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు 89.96 లక్షల కుటుంబాలకు మళ్లీ కొత్త కార్డులు ఇస్తూనే, ఇప్పటి వరకు అసలు పొందని వాళ్లకీ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయనున్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 3 కోట్ల మందికి ఈ స్కీమ్ వర్తించేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఆరోగ్య శ్రీకి ప్రతి ఏటా దాదాపు రూ. 1,100 కోట్లు ఖర్చు అవుతుండగా, కొత్త కార్డుల ద్వారా మరో నాలుగైదు వందల వరకు ఖర్చు పెరుగుతుందని ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు.

# తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ అన్యాయం చేస్తున్నాయి

### ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శ



సిద్దిపేట: ఆరు గ్యారంటీలతో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని, బీజేపీకి 8 సీట్లు ఇస్తే తెలంగాణకు గుండు సున్నా ఇచ్చిందని, ఆంధ్రా తీపి అయిందని, తెలంగాణ చేదు అయ్యిందా అని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 229 మందికి రూ. 56 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ తమకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పింఛను రాక అవ్వతాతలు అరిగోస పడుతున్నారని, రైతు బంధు రాక రైతులు ఆందోళన చెందుతున్నారని, నిరుద్యోగ యువతను ఉద్యోగాల పేరిట మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ ఆడపిల్ల పెండ్లికి కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు, బిడ్డ ప్రసవానికి పోతే కేసీఆర్ కిట్ వస్తుండే, కానీ లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తా అని ప్రగల్బాలు పలికి.. అధికారంలోకి వచ్చాక తులం బంగారం తుస్‌మనిపించారని, ఇచ్చే లక్ష రూపాయలు.. రాక 8 నెలలు అవుతుందని అన్నారు. కేసీఆర్ రైతు బంధు పేరుతో కేసీఆర్ రూ. 5 వేలు ఇస్తే.. దాన్ని భరోసా కింద మార్చి రూ. 7,500 ఇస్తామని గొప్పలు చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. మహిళకు ఇస్తామన్న రూ. 2500 ముచ్చట లేదని అన్నారు. మద్యంపై గతేడాది కంటే రూ. 7,300 కోట్లు బడ్జెట్ ఎందుకు పెంచారని ప్రశ్నించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్స్ కూలిపోతే కాళేశ్వరం మొత్తం కూలి పోయిందన్నారని, కాళేశ్వరం కూలిపోతే రంగనాయక సాగర్‌లోకి నీళ్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. త్వరలోనే సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి చెరువు, కుంటను గోదావరి జలాలతో నింపుతామని తెలిపారు. సిద్దిపేట జిల్లా, గోదావరి జలాలు, రైలు, మెడికల్ కాలేజ్ అన్ని కేసీఆర్, బీఆర్ఎస్‌తోనే సాధ్యమయ్యాయని స్పష్టంచేశారు. తమది సిద్దిపేటని గర్వంగా చెప్పుకొనే అభివృద్ధిని చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ లో ఫైట్...

వరంగల్: కాంగ్రెస్ రాజకీయాల్లో ఇదో కొత్త రకమైన పోరు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ముగ్గురు సీనియర్ నేతలకు పరీక్షగా మారాయి. తనయులను గెలిపించుకోవాలని ఓ ఎమ్మెల్యేతోపాటు మరో సీనియర్ నేత? అనుచరుడిని అందలం ఎక్కించాలనే పట్టుదలతో మరో ఎమ్మెల్యే యూత్ కాంగ్రెస్ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నారని అంటున్నారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెల 5 నుంచి వచ్చే నెల 5 వరకు యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ఉంటుంది. ఈ ప్రక్రియతో పాటే సంస్థాగత ఎన్నికలు ఉంటాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో ఎవరికి వారు పోటాపోటీగా సభ్యత్వ నవోదు చేసన్తా పదవుల కోసం ప్రయత్నిస్తున్నారు.ఐతే హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి మాత్రం తీవ్రంగా పోటీ నెలకొనడం కాంగ్రెస్‌లో చర్చకు దారితీస్తోంది. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, వరంగల్, హన్మకొండ, కాజీపేట త్రీ సిటీస్‌లో ఐదుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో మంత్రి కొండా సురేఖతోపాటు ఎమ్మెల్యేలు నాయని రాజేంద్రనాథ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి ఉన్నారు. ఐతే మంత్రి కొండా సురేఖతోపాటు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి యూత్ కాంగ్రెస్ వ్యవహారాల్లో అసలు జోక్యం చేసుకోవడం లేదని చెబుతున్నారు. పార్టీలో యువ నేతలు అంతా తమకు సమానమేనని చెబుతున్న మంత్రి, ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరు గెలిచినా తమకు ఓకే అంటున్నారట.కానీ, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయని రాజేంద్రనాథ్‌రెడ్డి మాత్రం హన్మకొండ యూత్ కాంగ్రెస్ పదవిని సవాల్‌గా తీసుకున్నట్లు చెబుతున్నారు. ఎస్సీలకు రిజర్వు చేసిన ఈ పదవి కోసం ఎమ్మెల్యే నాగరాజు కుమారుడు దిలీప్‌కుమార్‌తోపాటు ఎమ్మెల్యే నాయని అనుచరుడు పల్లకొండ సతీశ్ పోటీ పడుతున్నారు. ఈ ఇద్దరికీ దీటుగా సీనియర్ నేత నమిండ్ల శ్రీనివాస్ కుమారుడు మనోజ్ కూడా పోటీకి సై అంటుండటంతో యూత్ పోరు హోరాహోరీగా మారిందంటున్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పీసీసీ నేత నమిండ్ల శ్రీనివాస్ తమ వారసుల కోసం ప్రచారం చేస్తుండటం ఆసక్తి పుట్టిస్తోంది. నమిండ్ల శ్రీనివాస్ కుమారుడు మనోజ్ పోలీస్ ఉద్యోగానికి కూడా రాజీనామా చేసి యూత్ కాంగ్రెస్ పదవికి పోటీ పడటం చర్చనీయాంశంగా మారింది. ఇక ఎమ్మెల్యే నాగరాజు కుమారుడు దిలీప్ తండ్రి సహకారంతో తన ప్యానెల్ కోసం ప్రచారం చేస్తున్నారు. మరోవైపు వరంగల్ నగరంపై పట్టు కోసం ప్రయత్నిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తన అనుచరుడు పల్లకొండ సతీశ్‌ను బరిలోకి దింపారు. సతీశ్‌కు మద్దతు కూడగట్టేలా ఎమ్మెల్యే పావులు కదుపుతుండటం యూత్ కాంగ్రెస్ ఎన్నికను ఇంట్రెస్టింగ్ మార్చేసిందంటున్నారు.ఒక జిల్లా యూత్ కాంగ్రెస్ పదవికి ఇద్దరు ఎమ్మెల్యేలు, మరో సీనియర్ నేత తీవ్రంగా ప్రయత్నాలు చేయడంపై కాంగ్రెస్ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. పైగా ముగ్గురూ తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఇతర ఎమ్మెల్యేల సహకారం కోరుతుండటం పార్టీలో ఆసక్తి రేపుతోంది. పార్టీపై పూర్తిస్థాయిలో ఆధిపత్యం కొనసాగించడం కోసమంటూ యూత్ కాంగ్రెస్ ఎన్నికను అడ్డుపెట్టుకున్న ఎమ్మెల్యేలు.. ప్రత్యర్థి వర్గాల వారిని బెదిరిస్తున్నట్లు విమర్శలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్‌లో ఏళ్ల తరబడి చేసినవారికే అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే నాయని వర్గం ప్రచారం చేయడంతోపాటు కొత్తగా పార్టీలోకి వచ్చి వారికి అవకాశం ఇవ్వొద్దని పిలుపునిస్తోంది. ఇక జిల్లా పరిధిలోని మిగతా ఎమ్మెల్యేలను కలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు తన కుమారుడికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. మొత్తానికి ఏ ఎన్నికకు లేని స్థాయిలో యూత్ కాంగ్రెస్‌పై నేతలు ఫోకస్ పెట్టడమే హాట్‌టాపిక్‌గా మారింది.

# సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రాణాపాయస్థితిలో విద్యార్థి...

### బిసి గురుకులాలను పట్టించుకోని ఆర్సీఓ...

కొత్తగూడెం, లక్ష్మీపురం బీసీ గురుకులంలో ప్రిన్సిపాల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యార్థి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈసన్నపల్లి పవన్ సాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్గంపాడు మండలం, లక్ష్మీపురంలోని బిసి బాలుర గురుకులంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా, దండుగుల సాయికిరణ్, ఖమ్మం జిల్లా చింతకాని మండలానికి చెందిన విద్యార్థి రెండు ముక్కు ఎముకలు విరిగి ఆసుపత్రిలో చేరాడన్నారు. ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ కారణంగా ఓ విద్యార్థి సాయికిరణ్ ను కొట్టి ముక్కు ఎముకలు విరగగొట్టాడు. ఎముకలు విరిగిన సాయికిరణ్ ఖమ్మం పట్టణ కేంద్రంలోని ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, ఆపరేషన్ కు కనీసం రూ.లక్ష అవసరం ఉండగా తమ కుటుంబం డబ్బుల్లేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందన్నారు. ఆపరేషన్ కు డబ్బులు లేని పరిస్థితుల్లో వడ్డీలకు తీసుకువచ్చి ఆపరేషన్ చేయించాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇంత జరిగినా కనీసం ఆర్ సిఓ, డిసిఓ పట్టించుకోకపోవడంతో కుటుంబం ఏఐఎస్ఎఫ్ సంఘాన్ని ఆశ్రయించిందని అన్నారు. బీసీగురుకులాల్లో ఆర్ సిఓ, డీసీఓ ప్రిన్సిపాల్ ల నిర్లక్ష్యం తార స్థాయికి చేరింది. బీసీ గురుకులల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం లేదని, రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని,మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. అద్దె బిల్డింగ్ లలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని , వీటన్నింటినీ ఆర్ సిఓ కనీస పర్యవేక్షణ చేయడం లేదన్నారు.అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్ సిఓ ఇంటర్మీడియట్ అడ్మిషన్లలో తనకు నచ్చిన వారికి మాత్రమే అడ్మిషన్లు ఇస్తుందని. పేద పిల్లలకు



అడ్మిషన్లు ఇవ్వడం లేదు, విద్యార్థులు సప్లిమెంటరీ పాస్ అనే పేరుతో అడ్మిషన్ తిరస్కరిస్తున్నారన్నారు. బిసి గురుకులాల్లో కేవలం కుటుంబం సంవత్సర ఆదాయం ఆధారంగానే అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉండగా, మెరిట్ పేరుతో పేద విద్యార్థులకు అడ్మిషన్లు తిరస్కరిస్తున్నారు. బీసీ గురుకులాల్లో ఇటువంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు అడ్మిషన్లు కేటాయించే విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పలుమార్లు తమ దృష్టికి తీసుకువెళ్లినా పేద విద్యార్థులకు కనీసం అడ్మిషన్లు కేటాయించడం లేదు. పలుకుబడి ఉన్న నాయకులుకు రెకమండేషన్లు చేస్తే అడ్మిషన్లు దొరికే పరిస్థితి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకులల్లో తీవ్రమైన సమస్యలున్నప్పటికీ రీజినల్ కోఆర్డినేటర్ అంజలి ఏనాడు కనీసం పట్టించుకున్నది లేదని తెలిపారు. కనీసం ఓ విద్యాసంస్థను సందర్శించిన సందర్భం కూడా లేదు అన్నారు. హాస్టల్లో విద్యార్థులు కొట్టుకుంటే కింద పడ్డ అని చెప్పేసి లెటర్ రాయాలంటూ, హౌస్ మాస్టర్ మరో టీచర్ వేధించడం ఏంటి? తక్షణమే విద్యార్థి కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి ఆసుపత్రికి అయ్యే ఖర్చు బీసీ గురుకులాల కమిషనరేట్ భరించాలన్నారు. తక్షణమే బీసీ గురుకుల కమిషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని కుటుంబానికి తగు న్యాయం చేయాలని కోరారు.

# రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వాలు పని చేయాలి

### - శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి
### - టీఎస్‌యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా సదస్సు




సూర్యాపేట: రాజ్యాంగ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వాలు పనిచేసినప్పుడే అందరికీ సమ న్యాయం జరుగుతుందని ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) సూర్యాపేట జిల్లాశాఖ ఆధ్వర్యంలో '50 ఏండ్ల ఉపాధ్యాయ ఉద్యమం %-% యూటీఎఫ్ ప్రస్థానం' అంశంపై జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. 1974 ఆగస్టు 10వ తేదీన చారిత్రక అవసరంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఏర్పడిందని తెలిపారు. సుదీర్ఘమైన పోరాటాలు, నిరంతర ప్రాతినిధ్యాలు చేసి విద్యారంగంలో అనేక సమస్యలను పరిష్క రించడంలో నిక్కచ్చిగా ఉద్యమాలు చేపట్టినట్టు తెలిపారు. తత్ఫలితంగా రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన, అప్రెంటీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ రద్దు, టైమ్ స్కేల్ అమలు లాంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో యూటీఎఫ్ పెద్దన్న పాత్ర పోషించిందని కొనియాడారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు, పీడీఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితంగా అనేక విద్యారంగ సమస్యలను పరిష్కరించుకున్నట్టు తెలిపారు. యూటీఎఫ్ నిరంతరం ఉపాధ్యా హక్కులు, బాధ్యతలే రెండు నేత్రాలుగా.. సంఘ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు మధ్యాహ్న భోజనం రేట్లను పెంచాలని కోరారు. మోడల్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు, పదోన్నతులు జరిపేలా చూడాలని తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ పే అమలు చేయాలన్నారు. కొత్త పీఆర్సీ రిపోర్టును వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి, కె.అరుణ భారతి, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సీహెచ్.వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, ఎం.నాగేశ్వర్‌రావు, బి.ఆడం, వి.రమేశ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్.సాంబయ్య, సభ్యులు సీహెచ్.రమేష్, అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఆర్.శ్రీను, సోషల్‌మీడియా కన్వీనర్ డి.శ్రీనివాసచారి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి.ఆనంద్, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మృతిపై స్పందించిన అధికారులు

**గురుకులంలో పాత భవనాలు కూల్చివేత**
**ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు మృతి,**
**మరో నలుగురు విద్యార్థుల అస్వస్థత.**
**పాము కాటుతోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు అనుమానం**
**భయాందోళనతో పిల్లలను స్వగ్రామాలకు వెళ్లిపోయిన పేరెంట్స్...ఖాళీ అయిన హాస్టల్**

జగిత్యాల: జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 15 రోజుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి, నలుగురు విద్యార్థులు అస్వస్థతకు కావడంపై అధికారులు స్పందించారు. గురుకులం ఆవరణలోని పాత భవనాలు చెత్తాచెదారాన్ని తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. గురుకుల పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం, పాత భవనాలు, అస్తవ్యస్తంగా మారిన పరిసరాలతో పాము కాటుతోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. నిన్న ఒక విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థకు గురికావడంతో భయాందోళనకు గురైన పేరెంట్స్ తమ పిల్లలను స్వగ్రాములకు తీసుకెళ్లారు. దీంతో హాస్టల్ మొత్తం ఖాళీ అయింది. ప్రస్తుతం పిల్లలు లేని గురుకులంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పనులు చేపట్టారు అధికారులు. పాత భవనాలను కూల్చివేసుండగా ఓ పాము బుస్సులు కొడుతూ బయటికి రావడంతో చంపేశారు. గురుకులం ఆవరణ మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చుతామని అధికారులు ప్రకటించారు.

# 'చెక్‌డ్యామ్'ను పట్టించుకోకపోవడం శోచనీయం

### - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

గార్ల: మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని రాంపురం చెక్‌డ్యామ్‌పై వర్షాకాలంలో వరదనీటి ప్రవాహంతో నెలల తరబడి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నా ప్రభుత్వాలు చెక్‌డ్యామ్‌పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయకపోవడం శోచనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాంపురం సమీపంలో తక్కువ ఎత్తులో ఉన్న పాకాల చెక్ డ్యామ్‌ను ఆదివారం స్థానిక సీపీఐ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. తక్కువ ఎత్తులో నిర్మించిన చెక్ డ్యామ్‌పై వరదనీరు అధికంగా ప్రవహిస్తుండటంతో వర్షాకాలంలో సుమారు 3 నెలల పాటు దాదాపు 10 గ్రామాల ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెక్ డ్యామ్ వరదనీటిలో పడి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయన్నారు. ఎన్నికలప్పుడే చెక్ డ్యామ్‌పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం గుర్తుకు వస్తుందని, అతర్వాత ఆ ఊసే ఎత్తరని విమర్శించారు. చెక్ డ్యామ్‌పై వరదనీటిని



ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి పరిశీలించినా హైలెవల్ డ్యామ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు.

సమస్యను సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి రెడ్డి, రాష్ట్ర, జిల్లా సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, బి అజరు సారథి, మండల కార్యదర్శి జె వెంకన్న, నరసింహారావు, రమేష్, లోకేష్, వెంకటేష్, జనార్ధన్, బిక్షమయ్య, భీముడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాల అదిరోహణ' స్వేరోస్' సంకల్పం..

### - స్వేరోస్ పైలాన్ శంకుస్థాపనలో ఓరుగంటి.

బెజ్జంకి : బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యవైపు నడిపించి ఎవరెస్ట్ శిఖరాన్ని అదిరోహించే సంకల్పాన్ని కల్పించిన ఘనత 'స్వేరోస్'దని రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ అన్నారు.

అదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణం వద్ద చేపట్టనున్న 'స్వేరోస్'పైలాన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ స్వేరోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేశ్ కుమార్, జిల్లాధ్యక్షుడు ఉప్పులేటి బాబు,అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షుడు బోనగిరి కొత్త రాజ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. స్వేరోస్ పైలాన్ నిర్మాణం ఉన్నత విద్యకు చిహ్నంగా మండలంలో నిలువాలని ఓరుగంటి ఆనంద్ అకాక్షించారు. స్వేరోస్ నాయకులు జేరిపోతుల



బాబు,బోనగిరి ఆనంద్, కాంపెల్లి జీవన్, రాఘవ నవనీత్ కుమార్,బోయిని సంపత్, రామంచ శేఖర్, కనగండ్ల ప్రశాంత్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో పంచాయితీ ఎన్నికలు..?

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి ముగిసి ఆరు నెలలు దాటడంతో ఇక ఆలస్యం చేయకూడదని భావిస్తోంది. ఇప్పటి వరకు అందుతున్న సమాచారాన్ని బట్టి పంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు దాదాపుగా సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ కసరత్తు చేస్తోంది. అధికారులు ఎన్నికలు నిర్వహించే తేదీలు, ఓటర్ల జాబితా ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. వారం రోజుల పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు బయలు దేరి వెళ్లారు. ఆయన తిరిగి వచ్చేసరికి పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశం కొలిక్కి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి రాగానే ఆయన ఆదేశాలతో ఎన్నికలకు నగరా మోగుతుంది. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేస్తుంది. సెప్టెంబర్ నెలలో ఎన్నికలకు వెళ్లేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై పంచాయతీరాజ్ శాఖ అధ్యనం చేస్తోంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి 2న ముగిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన ప్రవేశ పెట్టింది. నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. అయితే సర్పంచ్ ఎన్నికలు ఇప్పటికే నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వం దాన్ని పోస్ట్ ఫోన్ చేస్తూ వస్తుంది. అయితే రాజకీయ విశ్లేషకులు మాత్రం రుణమాఫీ అనంతరం గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రెండు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసింది. అలాగే ఆగస్టు నెల చివరి వరకు మూడో విడత రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామి ఇచ్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నేతలు పలుమార్లు సర్పంచ్ ఎన్నికలపై సమావేశం అయ్యారు. మాజీలుగా మారిన సర్పంచ్‌లు రోడ్డెక్కారు. తమ హయాంలో అప్పులు చేసి పనులు చేశామని, బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సచివాలయం ముట్టడికి యత్నించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి అనంతరం కొత్త పాలకవర్గాలు కొలువుదీరితే ఆర్థిక సంఘం నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్రం నుంచి వచ్చే నిధులతో సర్పంచ్‌లకు ఉన్న బకాయిలు చెల్లించడం ద్వారా సమస్య నుంచి బయటపడవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా ఎన్నికలు వీలైనంత వేగంగా సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ వర్గాల సమాచారం. ఎన్నికలు పూర్తయిన వెంటనే ఫలితాలు వెలువడగానే కొత్తగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లు అక్టోబర్ మొదటి వారంలో ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది.

# ఆదిలాబాద్ జిల్లాలో వైరల్ ఫీవర్స్

అదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ) నుంచి బోధనాస్పత్రుల దాకా రోజూ వేలాది మంది ఔట్ పేషెంట్లు క్యూకడుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నవారి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి కేసులూ నమోదవుతున్నాయి. విష జ్వరాలకు తోడు డెంగ్యూ సైతం విస్తరిస్తోంది. ఇప్పటివరకు నిర్మల్ జిల్లాలో 14 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి పరీక్షల కోసం వస్తున్న వారిలో దాదాపు వంద మంది జ్వరాలతో బాధపడుతున్నవారు ఉంటున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు వేల మందికిపైగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వర్షాలు కురవడంతో గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాల్లో పారిశుధ్యం లోపించడం, దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలు విష జ్వరాల బారినపడుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో వైద్యాధికారులు ప్రత్యేక సేవలు అందిస్తున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికోసం ఓపీ విభాగాన్ని కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దీనికి తోడుగా డెంగ్యూ జ్వర బాధితులకు ప్రత్యేక సేవలందించేందుకు 20 పడకలతో కూడిన స్పెషల్ వార్డును ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఈ వార్డులో 8 మందికి పైగా డెంగ్యూ బాధితులు ట్రీట్మెంట్ తీసుకోగా, వారిలో నలుగురు డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం మరో నలుగురు చికిత్స పొందుతున్నారు. అలాగే వివిధ పీహెచ్సీల పరిధిలో మరో 6 పాజిటివ్ కేసులు నమోదైనట్లు డీఎం అండ్ హెచ్ అధికారులు చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రితో పాటు భైంసా, ఖానాపూర్ ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నీ ప్రతిరోజు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరాలతో బాధపడుతున్న రోగులు ఉదయం 9 గంటల నుంచే ఇక్కడి ఓపీ విభాగాల్లో క్యూ కడుతున్నారు. పట్టణాల్లోని ప్రైవేట్ హాస్పిటళ్లలోనూ జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. ఉమ్మడి ఆదిలాబాద్ లోని నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాలలోని అన్నీ గ్రామాల్లో ఇదే తంతు కొనసాగుతోంది. దగ్గు, జలుబు, ఫ్లూ, విషజ్వరాలు, డెంగీ ఫీవర్ లు తదితర అంటూ వ్యాధులతో ఆసుపత్రులు కిటకిటలాడుతూన్నాయి. విస్తారంగా వర్షాలు కురవడంతో వర్షపు నీటి నిల్వలు దోమలకు ఆవాసలుగా మారాయి. పరిసరాల పరిశుభ్రత లేకుండా పోవడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. పారిశుధ్య అవగాహనా కార్యక్రమలు చేపడుతున్నప్పటికి లాభం లేకుండాపోతోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి సుమారు 60 కేసులు నమోదు అయ్యాయి. రోగులు ప్రభుత్వ ఆసుపత్రులు కంటే ప్రైవేటు ఆసుపత్రులను ఎక్కువగా ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గత నెలరోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్మల్, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 10వేల మంది రోగులు వైద్య పరీక్షలు చేసుకున్నారని ఆసుపత్రి రికార్డులు చెబుతున్నాయి

# బీజేపీ నేతలకు ఏమైంది...

హైదరాబాద్: 8 ఎంపీ సీట్లు.. 8 మంది ఎమ్మెల్యేలు. ఇది తెలంగాణలో బీజేపీ ట్రాక్ రికార్డ్.. రోజురోజుకు పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్ బీజేపీకి ఓ అవకాశం.. మరి ఆ అవకాశాన్ని బీజేపీ ఏ మేర అందిపుచ్చుకుంటుంది? ఈ క్వశ్చన్‌కు ఆన్సర్ జీరో అని చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీలోనే కల్లోల పరిస్థితులు ఉన్నాయి. ఎంతలా అంటే ఉన్న ఎనిమిది ఎమ్మెల్యేలు కూడా పార్టీ మీటింగ్‌కు హాజరుకాలేనంత.. ఇంతకీ బీజేపీలో ఏం జరుగుతుంది? భవిష్యత్ ఎన్నికలు, పార్టీ విస్తరణ.. ఈ అజెండాతో బీజేపీ ఓ మీటింగ్‌కు పిలుపునిచ్చింది. ఈ మీటింగ్‌లో పార్టీ ఫ్యూచర్ పరిస్థితేంటో కానీ.. ప్రసెంట్ అయితే ఏం బాగా లేదని తెలుస్తోంది. ఈ మీటింగ్‌కి టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో పాటు ఏకంగా ఏడుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. అటెండ్ అయ్యింది ఒకే ఒక్కరు. ఆయనే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త.. అటు ఎమ్మెల్యేలు రాలేదు.. ఎమ్మెల్సీలూ రాలేదు. దీంతో మరోసారి ప్రచారం మొదలైంది. పార్టీ పెద్దలు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగింది అని.. మరి జరుగుతుంది కదా.. పార్టీ పెద్దలంతా వచ్చి.. నేతలు రాకపోతేమరి మీటింగ్‌కు ఎందుకు రాలేదు అంటే.. ఒక్కొక్కరిది ఒక్కో రీజన్.. పార్టీ ఆఫీస్‌కు కూత వేటు.. అంటే పిలిస్తే పలికేంత దూరంటో ఉండే రాజాసింగ్ కూడా.. పార్టీ ఆఫీస్ మొఖం చూడలేదు. చాలా రోజులుగా పార్టీ ప్రజాప్రతినిధుల్లో ఓ రకమైన అలక కనిపిస్తోంది. పార్టీ యాక్టివిటీస్‌లో తమను ఇన్‌వాల్వ్ చేయడం లేదని. అందుకే ఈ మీటింగ్‌కు లైట్ తీసుకున్నారనేది టాక్. నిజానికి తెలంగాణలో గతంలో కంటే మంచి పోజిషన్‌లో ఉంది. దానిని మరింత మెరుగుపరుచుకునే చాన్స్ తీసుకోవడం లేదు. ఎందుకంటే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ టైమ్‌లో లీడర్సంతా కలిసికట్టగా ఎన్నికలకు రెడీ కావాలి. కానీ ఆ పరిస్థితులు లేవు. హైకమాండ్ కూడా ఇవన్నింటిని పరిశీలిస్తూనే ఉంది. అందుకే ఇలాగైతే కష్టమన్న భావనకు వచ్చినట్టుంది. అందుకే నేరుగా బీఎల్ సంతోష్‌తో పాటు మరికొంత మంది అ?రగ నేతలు ల్యాండ్ అయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో ఏం జరుగుతుంది? అంతర్గత వ్యవహారాల్లో ఏం జరుగుతుంది? ఇలా అన్ని అంశాలపై కేంద్ర కార్యాలయానికి రిపోర్ట్స్ అందాలి. కానీ అలా జరగడం లేదనేది కమలనాథుల సర్కిల్స్‌లోనే టాక్ వినిపిస్తోంది. అంతేకాదు అధ్యక్ష బాధ్యతల మార్పు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. అయితే 2028లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే అసలు టార్గెట్ అని తెలుస్తోంది. హైకమాండ్ దూరదృష్టితో ఉంటే.. లోకల్ నేతలు మాత్రం పరస్పర ఆరోపణలు, విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. మీకు మీరే.. మాకు మేమే అనే తీరు అర్ధవంతంగా కనిపిస్తోంది. అధ్యక్ష పదవి కోసం రెండుగా చీలిపోయారు నేతలు. కొత్త, పాత అంటూ రెండు గ్రూప్‌లు కట్టేశారు.. మరి అసలు పరిస్థితేమో ఇలా ఉంది. పార్టీ పెద్దలేమో భారీ ఆశలతో వస్తున్నారు. ఇప్పటికైనా గ్రౌండ్ రియాలిటీ తెలుసుకొని నేతలను చక్కదిద్దకపోతే పరిస్థితులు మెరుగవ్వడం పక్కన పెడితే.. మరింత దిగజారడం ఖాయం.

# సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక వెబ్ సైట్

హైదరాబాద్: సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్ నిర్వహిస్తోంది. 'నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్'లో బాధితులు ఫిర్యాదులు చేయవచ్చు. దేశంలో సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, వర్క్ ఫ్రమ్ హోమ్, యూట్యూబ్ వీడియోలు, కొరియర్ సర్వీసుల పేరుతో సైబర్ నేరగాళు ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా బాధితులు భారీ మొత్తంలో నష్టపోతున్నారు. అయితే సైబర్ మోసానికి గురైతే వెంటనే ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఇలా చేస్తే కొద్దో గొప్పో కోల్పోయిన డబ్బును తిరిగి పొందేందుకు అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ స్కామ్‌ల బారిన పడితే దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయొచ్చు. లేదంటే సంబంధిత వెబ్‌సైట్‌లో కంప్లైంట్ రిజిస్టర్ చేయవచ్చు. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్'లో బాధితులు ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయవచ్చు. ఈ వెబ్‌సైట్ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి. 1930 హెల్ప్ లైన్ నంబర్‌కి సైతం కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వొచ్చు. అయితే ఘటన జరిగిన 24 గంటల్లోపే ఈ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి. అప్పుడే సదరు ట్రాన్సాక్షన్లను ట్రాక్ చేసేందుకు అధికారులకు వీలుంటుంది. మోసపోయామని తెలిస్తే ఏ మాత్రం సందేహించకుండా వెను వెంటనే రిపోర్ట్ చేయడం మంచిది. వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేసే ప్రాసెస్ చూద్దాం. ముందు వెబ్ బ్రౌజర్ ఓపెన్ చేసి ష్టబిబిజుబబ://ఇ.ఎవవతీఇతీతిఎవ.ఐనీల.తిని . పోర్టల్‌కి వెళ్లాలి. హోమ్ పేజీలోకి వెళ్లి 'ఈతిశ్రీవ జీ ఇనీఎజూశ్రీజీతినిబి' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఇక్కడ కొన్ని నియమాలు, షరతులను చూపిస్తుంది. వీటిని చదివి యాక్సెప్ట్ చేసి, 'ఖీవజూనీతీబి నీబిష్త్రవతీ ఇ.ఎవవతీఇతీతిఎవ' అనే బటన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత 'ఇతిబితిళివని శ్రీనీణతిని' ఆప్షన్ సెలెక్ట్ చేసి.. మీ పేరు, ఫోన్ నంబర్, ఈ- మెయిల్ వంటి వివరాలను ఎంటర్ చేయాలి. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీ ఎంటర్ చేసి అక్కడున్న క్యాప్చా కోడ్‌ను బాక్సులో ఫిల్ చేసి సబ్మిట్ బటన్ నొక్కాలి. తర్వాతి పేజీలోకి తీసుకెళ్తుంది. ఇప్పుడు అసలు ప్రక్రియ మొదలవుతుంది. ఈ పేజీలో ఒక ఫారం కనిపిస్తుంది. మీకు జరిగిన సైబర్ మోసం గురించి ఈ ఫారంలో పేర్కొనాలి. అయితే, ఇందులో 4 సెక్షన్లు ఉంటాయి. సాధారణ సమాచారం, బాధితుల సమాచారం, సైబర్ నేరానికి సంబంధించిన సమాచారం, ప్రివ్యూ సెక్షన్‌లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌లో అడిగిన వివరాలను సమర్పిస్తూ ప్రక్రియను పూర్తి చేయాలి. మొదటి 3 సెక్షన్లు పూర్తయ్యాక ప్రివ్యూ సెక్షన్‌లో మళ్లీ ఒకసారి వెరిఫై చేయాలి. అన్ని వివరాలు సరిగ్గానే ఉన్నాయని భావిస్తే సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం ఘటన ఎలా జరిగిందనే వివరాలు నమోదు చేయాలి. నేరానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లు, ఫైల్స్ వంటి ఆధారాలు, సాక్ష్యాలు ఉంటే వాటిని పొందుపర్చాలి. వివరాలు సేవ్ చేసి నేరగాళ్ల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే ఫిల్ చేయాలి.

చివరికు ఒకసారి అప్లికేషన్ వెరిఫై చేసుకుని సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే, కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది. కంప్లైంట్ ఐడీతో పాటు ఇతర వివరాలతో కూడిన ఇ మెయిల్ వస్తుంది. ఆ తర్వాత అధికారులు దర్యాప్తు ప్రారంభిస్తారు.

# కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు

నిజామాబాద్: కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు.. వాటిని లెక్కించేందుకు యంత్రాలు.. అవి లెక్కించినా ఒక పట్టానా లెక్క అంతు పట్టలేదు. ఆ నగదే అలా ఉందనుకుంటే.. దానికి బంగారం తోడైంది. ఒక్కో నెక్లెస్ ఒక్కో తీరుగా ఉంది. ఆ డిజైన్లు చూస్తుంటే అధికారులకు మతి పోయి నంత పనయింది. ఇలా బంగారం, నగదు మొత్తం గా లెక్కిస్తే ఏసీబీ అధికారులకు దాదాపు మూర్చ వచ్చినంత పనైంది.. ఉదయం నుంచి మొదలుపెడితే సాయంత్రం పొద్దుపోయేదాకా లెక్కిస్తే గాని ఆ సొమ్ము అంచనా ఎంత అనేది అర్థం కాలేదు. విడతల వారీగా అధికారులు లెక్కించిన తర్వాత.. ఆ సొమ్ము విలువ ఎంతో తేలింది.. ఇంతకీ ఆ సొమ్ము ఏదో మద్యం షాపుల టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చింది కాదు.. విలువైన భూముల అమ్మకం ద్వారా వచ్చింది అంతకన్నా కాదు.. ఇంతకీ ఆ డబ్బు, ఆ బంగారం ఎక్కడ దొరికాయి? ఎందుకు అధికారులు ఆ స్థాయిలో తీవ్రంగా శ్రమించి లెక్క పెట్టారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ కథనం. లంచం అనే మహమ్మారి సమాజాన్ని పట్టిపీడిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని చేయాలన్నా లంచం ఇవ్వడం అనేది పరిపాటిగా మారింది. ఠాగూర్ సినిమాలో చిరంజీవి చెప్పినట్టు.. ప్రతి పనికి లంచం అనేది సర్వసాధారణమైపోయింది. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, మున్సిపల్ శాఖలో అవినీతి తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఏసీబీకి విస్తృత అధికారాలు ఇవ్వడంతో ఆ శాఖకు చేతినిండా పని దొరికింది. దీంతో ప్రతిరోజు ఏదో ఒక అధికారిని వారు పట్టుకుంటున్నారు. ఆ పట్టుకుంటున్న సమయంలో భారీగా నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే ఏసీబీ చరిత్రలో తొలిసారిగా భారీగా నగదు చేసుకొని.. అధికారిని అదుపులోకి తీసుకున్నారు. నిజామాబాద్ జిల్లాలో నగర పాలక సంస్థలో అవినీతి తారాస్థాయికి చేరిందని ఏసీబీ అధికారులకు ఇటీవల వరుసగా ఫిర్యాదులందాయి. ఆ ఫిర్యాదుల ఆధారంగా సమాచారాన్ని సేకరించిన ఏసీబీ అధికారులు శుక్రవారం రంగంలోకి దిగారు. నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ నరేందర్ నివాసం పై ఏసీబీ అధికారులు మూకుమ్మడిగా దాడులు చేశారు. దాదాపు పదిమంది అధికారుల బృందం శుక్రవారం ఉదయం నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ నివాసంలోకి చేరుకున్నారు. అనంతరం నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ కుటుంబ సభ్యుల ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించారు. వారి భద్రత మధ్య నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ నివాసంలో సోదాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికారుల సోదాల్లో నరేందర్ ఆదాయానికి మించిన ఆస్తులు బయటపడ్డాయి. ఈ తనిఖీలలో భారీగా నగదు లభ్యమైంది. నరేందర్ ఇంట్లో 2.93 కోట్ల నగదు, రూ 1.10 కోట్ల బ్యాంక్ బ్యాలెన్స్ ను గుర్తించారు. 1.10 కోట్ల నగదు బ్యాలెన్స్ నరేందర్, అతడి భార్య, అతడి తల్లి ఖాతాలో ఉన్నాయి. నగదు మాత్రమే కాకుండా 51 తులాల బంగారాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇది మాత్రమే కాకుండా 17 ప్రాంతాలలో స్థిరాస్తులు ఉన్నట్టు గుర్తించారు.

బహిరంగ మార్కెట్ ప్రకారం వాటి విలువ 1.98 కోట్లు ఉంటుందని అధికారులు లెక్క తేల్చారు. ఇప్పటివరకు మొత్తం 6.07 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ అధికారులు ప్రకటించారు. అనంతరం నరేందర్ ను అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం విచారణ నిమిత్తం ఏసిబి కోర్టుకు తరలించారు.

ఇక నిజామాబాద్ నగరపాలకంలో నరేందర్ చాలా ఏళ్లుగా పనిచేస్తున్నాడు. పైసలు ఇస్తేనే పనిచేస్తాడని అపవాదు అతనిపై ఉంది. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పెద్దల అండదండలతో అతడు రెచ్చిపోయాడని ఆరోపణలు ఉన్నాయి. ఇతడు మాత్రమే కాకుండా, ఇతడి పై ఉన్న అధికారులు సైతం లంచావతారులేనని తెలుస్తోంది. అయితే వారిపై కూడా ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో.. త్వరలోనే వారిపై కూడా దాడులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు ఏసీబీ చరిత్రలో రెవెన్యూ అధికారుల వద్దనే భారీగా ఆస్తులు స్వాధీనం చేసుకున్నారు. కానీ తొలిసారిగా పురపాలక శాఖకు చెందిన ఒక కీలక అధికారుల నుంచి ఈ స్థాయిలో ఆస్తులు స్వాధీనం చేసుకోవడం.. ఇదే తొలిసారి.

# కాంగ్రెస్, గులాబీ మధ్య సోషల్ మీడియా వార్

హైదరాబాద్: రాజకీయాల్లో ఇప్పుడు ప్రతిపక్షమంటే రోడ్డెక్కి పోరాటం చేయాల్సిన పని లేదు. ఆ పని చేయాల్సినప్పుడు చేయవచ్చు..కానీ రోజూ సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై విరుచుకుపడవచ్చు. ఈ విషయలో భారత రాష్ట్ర సమితికి ఉన్న నిర్మాణాత్మక సోషల్ మీడియా సైన్యం ప్రభుత్వంపై ఓ రకమైన యుద్ధం చేస్తోంది. సోషల్ మీడియా సైన్యానికి రూల్స్ ఏమీ ఉండవు. ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు పెంచడానికి ఎలాంటి వార్త ఉపయోగపడుతుందో.. అలాంటి దాన్ని తెరపైకి తెచ్చి ప్రచారం చేయడమే. ప్రభుత్వం సీరియస్ అయి కేసులు పెడితే అదో అడ్వాంటేజ్ కానీ.. మైనస్‌గా భావించడం లేదు. పలితంగా ప్రభుత్వంపై ఎటాక్ అంతకంతకూ పెరిగిపోతోంది. దీనికి కౌంటర్ ఇవ్వడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా బలం సరిపోవడం లేదు. ఆ విషయం స్పష్టంగానే కనిపిస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారు. అధికార, మంత్రుల బృందంతో ఆయన వెళ్లారు. పెట్టుబడుల ఆకర్షణలో గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత క్రియాశీలకంగా పని చేసిన అధికారి జయేష్ రంజన్. కేటీఆర్ ఎప్పుడు విదేశీ పర్యటనకు వెళ్లినా ఆయనే పక్కన ఉంటారు. మొత్తం పెట్టుబడుల వ్యవహారాలు, ఎంవోయూలు.. చర్చలు ఆయన పర్యవేక్షణలో జరుగుతాయని అధికారులు అందరికీ తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయనకు ప్రాధాన్యం తగ్గలేదు. బీఆర్ఎస్ హయాంలో ఎంత ప్రాధాన్యం ఉందో.. కాంగ్రెస్ హయాంలోనూ అంత కంటే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. తాజాగా రేవంత్ పర్యటన ను కూడా ఆయనే సమన్వయ పరుస్తున్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలు, ఎంవోయూలను ఆయన దగ్గరుండి చూసుకుంటున్నారు. అయితే స్వచ్ఛబయో అనే ఓ కంపెనీతో చేసుకున్న ఎంవోయూ వివాదాస్పదమయింది. ఆ కంపెనీ ఇటీవలే ప్రారంభించారని దానికి రేవంత్ సోదరుడు యజమానికి బీఆర్ఎస్ సోషల్ మీడియా బయట పెట్టి అసలు రేవంత్ సర్కార్ చేసుకుంటున్న ఒప్పందాలన్నీ ఫేక్ అని ప్రచారం ఉద్ధృతంగా చేసింది. దీంతో జయేష్ రంజన్ స్వయంగా వివరణ ఇస్తూ వీడియో విడుదల చేయాల్సి వచ్చింది. కేటీఆర్ తమ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని అత్యంత పటిష్టంగా నిర్మించుకన్నారు. వ్యవస్థీకృతమైన సోషల్ మీడియా విభాగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉంచుకున్నారు. పార్టీ కోసం విస్తృతంగా సోషల్ మీడియాలో పని చేసే వారు హైదరాబాద్ లో మాత్రమే కాదు.. ప్రపంచంలో అనేక దేశాల్లో ఉంటారు. వీరందర్నీ కోఆర్డినేట్ చేసే వ్యవస్థను కూడా పకడ్బందీగా నియమించుకున్నారు. అందుకే ఓ అంశాన్ని ట్రెండ్ చేయాలంటే.. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇట్టే చేసేస్తుంది. సోషల్ మీడియా ప్రభావం తెలుసు కాబట్టి.. కేటీఆర్ ఓడపోయిన తర్వాత కూడా సోషల్ మీడియా బలహీనపడకుండా చూసుకుంటున్నారు. దానికి ఇప్పుడు ప్రతిపలం కనిపిస్తోంది . కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చికాకు పెట్టడంలో సోషల్ మీడియా విభాగమే కీలకంగా ఉంది. కేసులు అయినా ఎవరూ భయపడటం లేదు. రాజకీయాల్లో నిజమా.. ఫేకా అన్నదానికి ఇప్పుడు విలువలేదు. ఎంత మంది ప్రజల్ని నమ్మించగలమన్నదే కీలకం. ప్రభుత్వంపై అపోహలు.. వ్యతిరేకత పెంచగలిగితే ఎలాంటి అవకాశాన్ని అయినా వదలరు. గత ఐదు నెలల కాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్ని ప్రచారాలు చేసిందో లెక్కే లేదు. కరెంట్ ఉండదన్న దగ్గర నుంచి.. ప్రతి సమస్యనూ భూతద్దంలో చూపించడం ప్రారంభించారు. చివరికి మంత్రులు కూడా స్పందించాల్సి వచ్చింది. అయితే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాకు.. తమ సోషల్ మీడియా ద్వారా కౌంటర్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వెనుకబడిపోయింది. కౌంటర్లు ఇవ్వలేకపోతున్నామని .. అనిపించడంతో .. కొత్తగా టీముల్ని ఎంపిక చే?సకోవాలని అనుకుంటున్నారు. సోషల్ మీడియా ప్రచారంలో ఇన్నోవేటివ్ ఆలోచనలతో ఉండే.. రాజకీయ వ్యూహకర్త.. సునీల్ కనుగోలును ఈ అంశంలో సంప్రదించారని ఆయన త్వరలోనే లీడ్ తీసుకుంటారని.. కాంగ్రెస్ సోషల్ మీడియా కష్టాలు తీరిపోతాయని అంటున్నారు. ఇప్పటికైతే బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆరోపణలు చేయడం.. కాంగ్రెస్ వివరణ ఇచ్చుకోవడంతోనే సరిపోతోంది.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

హైదరాబాద్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ముగ్గురు దుర్మరణం పాలైన విషాద ఘటన హైదరాబాద్ ఓల్డ్ సిటీ చాంద్రాయణగుట్టలోని బండ్లగూడలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు అతివేగంగా వెళ్తుండగా బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయం ఎదుట అదుపుతప్పి ఒక్కసారిగా కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరు స్పాట్‌లోనే చనిపోయారు. స్థానికులు మరొకరిని సమీప ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి




వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బదిలీపై వెళ్లిన ఏఎన్ఎం

**-బోరున విలపించిన తోటి సిబ్బంది**

మంథని : ప్రభుత్వ ఉద్యోగి కి బదిలీలు సహజమే కానీ తోటి ఉద్యోగులతో ఒకే కుటుంబంలోని సభ్యుల కలిసిమెలిసి ఉంటే ఆ బంధం విడిపోయేముందు ఎంత ఆవేదన ఉంటుందో గుంజపడుగు పల్లెదవాఖాన లో కన్నీరు పెట్టిన సిబ్బందిని చూస్తే తెలుస్తుంది. గుంజపడుగు సబ్ సెంటర్ లో పదిహేను సంవత్సరాలు గా ఏ ఎన్ ఎం గా విధులు నిర్వహించిన కె. శోభ ఇటీవల రాష్ట్రప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియ లో గుంజపడుగు నుండి ముస్త్యాలకు బదిలీ అయింది. గుంజ పడుగు సబ్ సెంటర్ సిబ్బంది వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం శోభ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎం ఎల్ హెచ్ పి, సెకండ్ ఏ ఎన్ ఎం ,ఆశ వర్కర్లు బోరున విలపించారు. రక్త సంబంధం ఉన్నవారి కంటే ఎక్కువగా కలిసున్నామని మా నుండి దూరం కావడం తట్టుకోలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేమంతా తీవ్ర మనోవేదన కు గురవుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం శోభ మాట్లాడుతూ గుంజపడుగు గ్రామ ప్రజలు తనను ఎంతో ఆదరించారని, ఎం ఎల్ హెచ్ పి, సెకండ్ ఏ ఎన్ ఎం,ఆశ వర్కర్లు పేగుబంధమై పోయారని వారిని వదలి వెళ్ళడం బాధగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం శోభ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

# ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్.. IPLలో 5 జట్ల కెప్టెన్లు ఔట్..




IPL 2025 రాబోయే సీజన్‌లో చాలా మార్పులు జరగబోతున్నాయి. వచ్చే సీజన్‌కు ముందు, ఐపిఎల్‌లో పెద్ద వేలం ఉంటుంది.
ఇందులో మొత్తం పది జట్ల కొత్త లుక్ కనిపిస్తుంది. రిటైన్ చేసే నంబర్ ధృవీకరించబడనప్పటికీ, చాలా మంది ఆటగాళ్లు వేలంలో టీంలు మారే అవకాశం ఉంది. జట్ల మార్పులపై ఇప్పటికే మీడియాలో పలు ఊహాగానాలు సాగుతున్నాయి. భారత క్రికెట్‌లోని కొన్ని ఉన్నత స్థాయి పేర్లు కొత్త జట్లలో చోటు సంపాదించడానికి ప్రయత్నించవచ్చు. తమ కెప్టెన్‌ని మార్చగల 5 జట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఆర్సీబీలో కేఎల్ రాహుల్‌ను కెప్టెన్‌గా చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఫాఫ్ డుప్లెసిస్ తన కెరీర్ చివరి దశలో ఉన్నందున, కర్ణాటక ఆటగాడు, ఫ్రాంచైజీలలో ఆడిన అనుభవం ఉన్న రాహుల్ నాయకత్వ పాత్రను పోషించడానికి సరైన ఆటగాడు. %=జదీ% తమ భవిష్యత్తును నడిపించడానికి రాహుల్ సరైన ఎంపిక కావచ్చు. ఈ ఏడాది లక్నో సూపర్‌జెయింట్స్‌తో కేఎల్ రాహుల్ విడిపోతారని చాలా చర్చలు జరుగుతున్నాయి. గత సీజన్‌లో %వూా+% మేనేజ్‌మెంట్‌తో వివాదం తర్వాత, ఫ్రాంచైజీ అతనిని కొనసాగించే అవకాశం లేదు. %వూా+% కొత్త కెప్టెన్‌ని కనుగొనవలసి ఉంటుంది. రోహిత్ శర్మ లేదా సూర్యకుమార్ యాదవ్ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడి కోసం జట్టు వెతుకుతోంది. వీరిలో ఎవరైనా ముంబై ఇండియన్స్‌ను విడిచిపెట్టాలని నిర్ణయించుకుంటే, లక్నో జట్టు వారిని కెప్టెన్‌గా చేయగలదు.
ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ జట్టును వీడవచ్చు. ఇది జరిగితే, క్యాపిటల్స్ కెప్టెన్ కోసం వెతకవలసి ఉంటుంది. ఫ్రాంచైజీని నడిపించగల అనుభవజ్ఞులైన అక్షర్ పటేల్ వంటి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. మెగా వేలానికి ముందు జట్టులో అట్టిపెట్టుకునే అవకాశం ఉన్న ఆటగాళ్లలో అక్షర్ కూడా ఒకడు. ఢిల్లీ జట్టు యువ ఆటగాడిని కెప్టెన్‌గా చేయాలని భావిస్తే అక్షర్ సరైన ఎంపిక కావచ్చు.
ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ నిరాశాజనక ప్రదర్శన గత సీజన్‌లోనూ కొనసాగింది. ఈ జట్టు కెప్టెన్ శిఖర్ ధావన్ కూడా గాయంతో ఇబ్బంది పడ్డాడు. ఈ సారి వేలంలో ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్‌ను చూడవచ్చు. యువ ఆటగాడిని కెప్టెన్‌గా చేయాలని పంజాబ్ టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఇదే జరిగితే జట్టుకు కొత్త కెప్టెన్ లభించే అవకాశం ఉంది. గత సీజన్‌లో ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా నియమించింది. అయితే, హార్దిక్ సారథ్యంలో టీమిండియా పెద్దగా విజయం సాధించలేదు. హార్దిక్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. జట్టును కట్టడి చేయడంలో విఫలమయ్యాడు. తాజాగా టీ20 ప్రపంచకప్‌లో టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు రోహిత్. రోహిత్‌కి మళ్లీ ముంబై కమాండ్ ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు. రోహిత్‌ని మళ్లీ ముంబై కెప్టెన్‌గా చేయగలనని భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఇటీవల చెప్పుకొచ్చాడు.

# ముగిసిన విశ్వక్రీడా పండుగ.. నెరవేరని భారత్ డబుల్ డిజిట్ కల

**బై బై పారిస్**
**తర్వాతి గమ్యస్థానం లాస్ ఏంజెల్స్**
**ఆరు పతకాలతోనే సంతృప్తి**
**మళ్లీ 'టాప్' లేపిన అమెరికా, చైనా**
**సుమారు మూడు వారాలుగా ప్రపంచ క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన పారిస్ ఒలింపిక్స్‌కు తెరపడింది.**



సరిగ్గా వందేండ్ల తర్వాత విశ్వక్రీడాపండుగకు ఆతిథ్యమిచ్చిన ఫ్యాషన్ నగరిలో జూలై 25న ప్రఖ్యాత సీన్ నదిలో ఆరంభమైన ఈ క్రీడలకు ఆదివారంతో శుభం కార్డు పడింది. పదివేలకు పైగా అథ్లెట్లు, 32 క్రీడలు, 329 క్రీడాంశాలతో 17 రోజుల పాటు క్రీడా ప్రపంచాన్ని మునివేళ్లపై కూర్చోబెట్టిన ఆటలు ఘనంగా ముగిశాయి. పతకాల పట్టికలో అగ్రస్థానం కోసం ఎప్పటిలాగే అమెరికా, చైనా 'టాప్' లేపగా పలు దేశాలు బోణీ కూడా కొట్టకుండానే రిక్తహస్తాలతో వెనుదిరిగాయి. 117 మంది భారీ బృందంతో పారిస్‌కు వెళ్లిన భారత్ ఈసారి 'రెండంకెల పతకాల' కలను నెరవేర్చుకోకుండానే స్వదేశానికి తిరుగు ప్రయాణమైంది. ఇక ఒలింపిక్స్‌లో తర్వాతి గమ్యస్థానం లాస్ ఏంజెల్స్. 2028లో ఈ నగరం విశ్వక్రీడలకు ఆతిథ్యమివ్వనుంది.
పారిస్: ఫ్యాషన్ నగరి పారిస్‌లో మూడు వారాలుగా క్రీడా లోకాన్ని అలరించిన విశ్వక్రీడా పండుగకు తెరపడింది. ఒలింపిక్స్ చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా స్టేడియం లోపల కాకుండా ప్రఖ్యాత సీన్ నదిలో ఆరంభ వేడుకలతో మొదలైన ఈ క్రీడలు ఆదివారంతో ముగిశాయి. ఎన్నో సంచలనాలు, మరెన్నో అబ్బురపరిచే ప్రదర్శనలు, కొత్తగా నమోదైన రికార్డులు, త్రుటిలో చేజారిన పతకాలు, క్రీడాకారుల నాలుగేండ్ల కఠోర శ్రమకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచిన పారిస్.. ఆటలకు ఘనంగా వీడ్కోలు పలికింది. ఐరాస గుర్తించిన దేశాలన్నింటితో పాటు ఒలింపిక్ శరణార్థుల జట్టు (ఐవోసీ) నుంచి పాల్గొన్న 10,500 మంది క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శనలతో అభిమానులకు అసలైన మజాను అందించారు. ఆతిథ్య పారిస్‌లోని 'ఒలింపిక్ గ్రామం'లో వసతుల లేమి, సీన్ నదిలో ఆరంభ వేడుకలు, అక్కడి నీటి నాణ్యతపై అపోహలు, పోటీల ఆరంభానికి ముందే అల్లరి మూకల బెదిరింపు చేష్టలు, బరిలో నిలిచిన పలువురు అథ్లెట్ల 'జెండర్'పై వివాదం, భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌పై అనర్హత వేటు వంటి చర్చోపచర్చలకు ఒలింపిక్స్ కేంద్ర బింధువైంది. విఘ్నాలన్నింటినీ దాటుకుని సాగిన పారిస్ ప్రయాణానికి ఆదివారంతో శుభం కార్డు పడింది. తదుపరి ఎడిషన్‌కు లాస్ ఏంజెల్స్ (అమెరికా) ఆతిథ్యమివ్వనుంది.
ఉందిలే మంచికాలం ముందుముందున!

పారిస్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత్ మరోసారి ఆరు పతకాలతో 'సింగిల్ డిజిట్'కే పరిమితమైంది. అయితే ఆశించిన మెడల్స్ రాకున్నా మన క్రీడాకారుల ఆట మునపటి కంటే బాగా మెరుగుపడింది. షూటింగ్‌లో యువ సంచలనం మను భాకర్ ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు కొల్లగొట్టి చరిత్రాత్మక ప్రదర్శన చేసింది. సరభ్‌జ్యోత్ సింగ్, స్వప్నీల్ కుశాలె, అర్జున్ బబుతా వంటి యువ షూటర్లు భవిష్యత్‌పై ఆశలు రేపుతున్నారు. పతకాలు రాకున్నా ఆర్చరీలో మన విలుకాళ్లు గతం కంటే మెరుగైన ప్రదర్శనే కనబరిచారు. బ్యాడ్మింటన్, ఆర్చరీ, షూటింగ్, అథ్లెటిక్స్ వంటి పలు క్రీడాంశాల్లో భారత్ నాలుగో స్థానంలో నిలిచి మరో ఏడు పతకాలు సాధించే అవకాశాన్ని కోల్పోయింది. అవీ వచ్చుంటే పారిస్‌లో మన లక్ష్యం నెరవేరేదే! టేబుల్ టెన్నిస్‌లో ప్యాడ్లర్లు మనికా బాత్ర, హైదరాబాదీ అమ్మాయి ఆకుల శ్రీజ సైతం ఫర్వాలేదనిపించారు. ఇక నీరజ్ మరో స్వర్ణం తేకున్నా రజతంతో రికార్డులు సృష్టించాడు. హాకీలో వరుసగా రెండోసారి కాంస్యం గెలుచుకున్న భారత జట్టు ఒలింపిక్స్‌లో 52 ఏండ్ల తర్వాత ఆస్ట్రేలియాను ఓడించడం విశేషం. బాక్సింగ్, అథ్లెటిక్స్‌లో మాత్రం దేశానికి నిరాశజనక ప్రదర్శనలు వచ్చాయి. రెజ్లింగ్‌లో వినేశ్ ఫోగాట్ 'వంద గ్రాముల' బరువు దేశ క్రీడాభిమానులకు కలిచివేయగా యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ మాత్రం 'పట్టు' వీడలేదు.

మళ్లీ వాళ్లే..
గత కొన్నేండ్లుగా ప్రపంచంపై ఆధిపత్యం కోసం అమెరికాతో ఢీ అంటే ఢీ అంటున్న చైనా ఒలింపిక్స్‌లోనూ ఆ దేశానికి అసలు సిసలు పోటీనిచ్చింది. ఈ రెండు దేశాలూ అగ్రస్థానం కోసం చెమటోడ్చాయి. తలా 40 స్వర్ణాలతో సత్తా చాటినా మొత్తంగా అమెరికాకు 126 పతకాలు రాగా చైనా 91 పతకాల వద్దే ఆగిపోయింది. టేబుల్ టెన్నిస్, జిమ్నాస్టిక్స్, డైవింగ్, షూటింగ్ వంటి క్రీడాంశాల్లో చైనా దూకుడు చూపించగా అథ్లెటిక్స్, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, రెజ్లింగ్‌లో అమెరికా ఆధిక్యంలో నిలిచింది. ఆతిథ్య ఫ్రాన్స్ 53 పతకాలతో ఐదో స్థానంలో నిలిచింది. ఆరు పతకాలు వచ్చినా స్వర్ణం లేకపోవడంతో భారత్ 71వ స్థానంతో ముగించింది.

# దేశవాళీ ట్రోఫీలో కోహ్లి, రోహిత్.. ఎందుకో తెలుసా..?




భారత జట్టు సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి , రోహిత్ శర్మలు ఇక టెస్టు క్రికెట్‌పై దృష్టి పెట్టనున్నారు.
శ్రీలంక పర్యటనలో వన్డే సిరీస్‌లో కోల్పోయిన నేపథ్యంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ కోసం ఇద్దరూ సన్నద్ధమవుతున్నారు. స్వదేశంలో జరుగనున్న ఈ సిరీస్‌లో సత్తా చాటేందుకు ఇద్దరూ దేశవాళీ ట్రోఫీ లో ఆడనున్నారు. ఈసారి దులీప్ ట్రోఫీలో కోహ్లి, హిట్‌మ్యాన్‌లు బరిలోకి దిగనున్నారు. వీళ్లతో పాటు పలువురు టీమిండియా టెస్టు ఆటగాళ్లు ఈ ట్రోఫీలో భాగం కానున్నారు. బీసీసీఐ రూల్స్ ప్రకారం టెస్టు జట్టుకి ఎంపికవ్వాలంటే ఆటగాళ్లు ముందుగా దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందే. అందుకని దులీప్ ట్రోఫీకి అందుబాటులో ఉండాలని సీనియర్ ఆటగాళ్లను బీసీసీఐ కోరింది. దాంతో రోహిత్, కోహ్లిలు ఈ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ వేదికగా సెప్టెంబర్ 5న దులీప్ ట్రోఫీ మొదలవ్వనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ట్రోఫీలో శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లు సైతం ఆడనున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ పర్యటనకు వెళ్లనున్న బంగ్లాదేశ్ ఆ తర్వాత భారత్‌కు రానుంది. ఇరుజట్ల మధ్య రెండు టెస్టులు, మూడు టీ20లు జరుగనున్నాయి. భారత్, బంగ్లాలు సెప్టెంబర్ 19వ తేదీన తొలి టెస్టులో తలపడనున్నాయి

# వాళ్లిద్దరు ప్రేమలో ఉన్నారా?





పారిస్ ఒలింపిక్స్ 2024 ముగిసింది. 16 రోజుల పాటు జరిగిన విశ్వ క్రీడలకు ఆగస్టు 11న శుభం కార్డు పడింది.
126 పతకాలతో అమెరికా తొలి స్థానంలో నిలిస్తే.. 91 పతకాలతో చైనా రెండో స్థానంలో నిలిచింది. ఇక 45 పతకాలు సాధించిన జపాన్ మూడో స్థానంలో నిలిచింది. 6 పతకాలతో భారత్ 71వ స్థానంలో నిలిచింది. టోక్యో 2020 ఒలింపిక్స్ లో భారత్ పతకాల పట్టికలో 48వ స్థానంలో నిలవగా.. ఈసారి మాత్రం ఆ స్థానం కంటే దిగువకు పడిపోయింది. ఇక ముగింపు వేడుకల సందర్భంగా భారత స్టార్ అథ్లెట్, జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా, మహిళా షూటర్ మనూ భాకర్ మాట్లాడుకున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.
ఈ వీడియోలో మనుభాకర్, నీరజ్ చోప్రాలు సిగ్గుపడుతూ మాట్లాడుకుంటారు. దాంతో వారిద్దరి మధ్య ఏదో ఉందంటూ నెటిజన్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తమని ఫోటో తీస్తున్న తన తల్లి సుమేధను మను భాకర్ వారించడం కూడా చర్చనీయాంశమైంది.
అనంతరం నీరజ్ చోప్రాతో మను భాకర్ తల్లి సుమేధ మాట్లాడింది. అతనితో తలపై ఒట్టు వేయించుకుంది. దీనికి సంబంధించిన వీడియో కూడా వైరల్ అవుతుంది. నీరజ్ చోప్రాతో సుమేధ ఏం మాట్లాడింది? ఎందుకు ఒట్టు వేయించుకుంది? అనే విషయాలపై కూడా నెటిజన్లు తమకు తోచినట్లు మాట్లాడుకుంటున్నారు. నీరజ్ చోప్రా, మను భాకర్ లు స్నేహితులా? లేక ఇద్దరి మధ్య రిలేషన్ ఉందా? అంటూ కూడా మాట్లాడుకుంటున్నారు. 'నీరజ్.. నీ పెళ్లి ఎప్పుడు?' అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.
టోక్యో ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నీరజ్ చోప్రా ఈసారి మాత్రం రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్ చోప్రా 89.45 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించాడు. ఫైనల్లో పాకిస్తాన్ త్రోయర్ అర్షద్ నదీమ్ 92.97 మీటర్ల దూరం విసిరి బంగారు పతకాన్ని సాధించాడు. ఇక మను భాకర్ విషయానికి వస్తే రెండు పతకాలతో మెరిసింది. మహిళల 10 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో, మిక్స్‌డ్ 10 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లలో కాంస్య పతకాలను సాధించింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ నాలుగో స్థానంలో నిలిచింది.

# మాజీ క్రికెటర్ కుమారుడికి ఒలింపిక్స్ లో రెండు స్వర్ణాలు..




ఒలింపిక్స్ పురుషుల 400 మీటర్ల హర్డిల్స్ రేసులో అమెరికాకు చెందిన రాయ్ బెంజమిన్ రెండు స్వర్ణాలు సాధించాడు. అతను ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ప్రదర్శనను అందించి 46.46 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. ప్రపంచ రికార్డు-హోల్డింగ్ ఒలింపిక్ ఛాంపియన్ కార్స్టన్ వార్హోమ్‌ను ఓడించడం ద్వారా బెంజమిన్ ఈ విజయాన్ని సాధించాడు. రాయ్ విజయంతో అమెరికా సంబరాలు చేసుకుంటుంది. అమెరికా కంటే ఎక్కువగా కరేబియన్ దేశం ఆంటిగ్వాలో ఈ బంగారు పతకాన్ని ఎక్కువగా జరుపుకొంటున్నారు.
బెంజమిన్ తండ్రి అంతర్జాతీయ క్రికెటర్..
రాయ్ బెంజమిన్ వెస్టిండీస్ మాజీ ఫాస్ట్ బౌలర్, క్రికెటర్ విన్‌స్టన్ బెంజమిన్ కుమారుడు. ఈయన విన్‌స్టన్ ఆంటిగ్వాకు చెందినవాడు. విన్‌స్టన్ 1986-1995 మధ్య 21 టెస్టులు, 85 ఓడీఐ మ్యాచ్‌లు ఆడి మొత్తం 161 వికెట్లు పడగొట్టాడు. పారిస్ ఒలింపిక్స్‌లో రాయ్ రెండు స్వర్ణాలు సాధించాడు. 400 మీటర్ల హర్డిల్ రేస్‌తో పాటు పురుషుల 4ఐ400 మీటర్ల రిలే రేసులోనూ బంగారు పతకం సాధించాడు. టోక్యో ఒలింపిక్స్‌లో రాయ్ ఒక స్వర్ణం, ఒక రజతం సాధించాడు. అమెరికాలో జన్మించిన రాయ్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌ని చేపట్టే ముందు క్రికెట్, అమెరికన్ ఫుట్‌బాల్ కూడా ఆడాడు. అతని కుమారుడు స్వర్ణం గెలిచిన తర్వాత.. విన్‌స్టన్ బెంజమిన్ క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ.. "ఒలింపిక్స్ నాకు ప్రపంచకప్ ఫైనల్ లాంటిది. నేను పెద్దగా ఎమోషన్ చూపించే వ్యక్తిని కాదు. ఇది ఒక అపురూపమైన క్షణం. నా కుమారుడి విజయంపై నేను చాలా సంతోషంగా ఉన్నాను. నా కొడుకు ఎంత కష్టపడ్డాడో నాకు తెలుసు." అని చెప్పారు.

# 'చీటింగ్' పోస్టుకు నటాషా లైక్.. నెట్టింట కొత్త చర్చ!




ఇంటర్నెట్ డెస్క్: భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య, సెర్బియా నటి నటాషా తమ వివాహ బంధానికి గత నెలలో ముగింపు పలికారు. ప్రస్తుతం వారి విడాకుల ప్రక్రియ కొనసాగుతోంది.
తాజాగా మరోసారి నటాషా వార్తల్లో నిలిచింది. ఈసారి రీల్స్‌కు లైక్ కొట్టింది. అయితే, సోషల్ మీడియాలో కొత్త చర్చకు తెరలేసింది. మోసం-భావోద్వేగాలను దుర్వినియోగం చేయడం వంటి రీల్స్‌కు నటాషా లైక్‌లు ఇచ్చింది. దీంతో హార్దిక్-నటాషా విడిపోవడానికి ప్రధాన కారణం 'చీటింగ్' కీలక పాత్ర పోషించిందని కామెంట్లు వస్తున్నాయి.
నటాషా లైక్ చేసిన పోస్టు స్క్రీన్‌షాట్లను ఓ యూజర్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. అయితే, దీనిపై ఇప్పటి వరకు తమ విడాకులకు గల కారణాలపై హార్దిక్, నటాషా అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుతం నటాషా సెర్బియాలో ఉంటోంది. హార్దిక్ ఇటీవలే శ్రీలంక పర్యటనకు వెళ్లి వచ్చాడు.
హార్దిక్ దేశవాళీలో ఆడతాడా?
టీ20 ప్రపంచ కప్ తర్వాత శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడిన హార్దిక్.. వన్డే సిరీస్ నుంచి వైదొలిగాడు. టెస్టుల్లోకి మళ్లీ పునరాగమనంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బీసీసీఐ మాత్రం పాండ్యను ఆడించాలనే ఉద్దేశంతో ఉంది. అతడు మాత్రం నిర్ణయం తీసుకోలేకపోతున్నాడు. వచ్చే నెలలో బంగ్లాతో టెస్టు సిరీస్ నేపథ్యంలో భారత క్రికెటర్లు దులీప్ ట్రోఫీలో పాల్గొనున్నారని తెలుస్తోంది. అయితే, హార్దిక్ మాత్రం ఆడేందుకు ఆసక్తిగా లేడు. దీంతో సుదీర్ఘ ఫార్మాట్‌లోకి మళ్లీ రావడం కష్టమేనని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

# వినేశ ఫోగట్ అనర్హత విషయంలో తప్పు ఎవరిదో చెప్పిన పీటీ ఉష

పారిస్ ఒలింపిక్స్ 2024 లో భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగట్ అనర్హత వేటుకు గురైన సంగతి తెలిసిందే.
మహిళల 50 కేజీలు ఫ్రీ స్టయిల్ విభాగంలో బరిలోకి దిగిన వినేశ్.. వరుసగా మూడు మ్యాచ్ ల్లో గెలిచి ఫైనల్ కు చేరుకుంది. అయితే ఫైనల్ బౌట్ కు ముందు ఆమె వెయిట్ నిర్ణీత 50 కేజీల కంటే ఎక్కువగా ఉన్నట్లు తేలింది. 100 గ్రాములు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. దాంతో వినేశ్ ఫోగట్ ను డిస్ క్వాలిఫై చేశారు. వినేశ్ అనర్హతకు గురవ్వడంతో భారత ఒలింపిక్ సంఘం(ఐఓఏ)తో పాటు వైద్య బృందంపై తీవ్ర విమర్శలు వచ్చాయి.
ఇక ఈ వ్యవహారంపై భారత ఒలింపిక్ సంఘం(ఐఓఏ) కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌ను ఆశ్రయించింది. ఇప్పటికే వాదనలు ముగియగా.. ఆగస్ట్ 13న తుది తీర్పు వెలువడనుంది. అయితే ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో వినేశ్ ఫోగట్ దే తప్పంటూ కామెంట్స్ చేశారు. ఈ విషయంలో ఐఓఏ వైద్య బృందం తప్పిదం ఏ మాత్రం లేదంటూ.. వారిని విమర్శించడం సిగ్గు చేటంటూ కామెంట్స్ చేశారు. ఐఓఏ వైద్య బృందం ఆటగాళ్ల గాయాలు మాత్రమే చూస్తారని.. బరువు పెరగడం.. తగ్గడం వంటి అంశాలు వారికి సంబంధం లేని విషయాలని పేర్కొన్నారు.



వినేశ్ ఫోగట్ ను అనర్హత వేటు వేసిన తర్వాత ఐఓఏ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిన్షా పార్దివాలపై విమర్శలు వచ్చాయి. ఈ సందర్భంగా పీటీ ఉష ఈ కామెంట్స్ చేశారు. వెయిట్ కేటగిరీకి సంబంధించిన క్రీడల్లో బరువు బాధ్యత సదరు కోచ్ లు, ప్లేయర్ల దే అంటూ ఆమె కామెంట్స్ చేశారు. పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కేవలం 6 పతకాలను మాత్రమే సాధించి 71వ స్థానంలో నిలిచింది. టోక్యోలో చేసిన ప్రదర్శనతో చూస్తే ఇది పేలవంగా ఉంది. టోక్యోలో బంగారు పతకాన్ని సాధించగా ఈసారి మాత్రం నిరాశ ఎదురైంది. వచ్చిన పతకాల్లో 6 కాంస్య పతకాలు కాగా.. కేవలం ఒక రజత పతకం మాత్రమే ఉంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**